TELTEL/2021/81079

ఆంధ్రప్రదేశ్

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఎడిటర్ : అనిల్ కుమార్

ఆదివారం
30 మార్చి
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 122

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH







పాఠకులకు, ప్రకటనకర్తలకు,శ్రేయోభిలాషులకు, రిపోర్టర్‌లకు, మిత్రులకు ఉగాది శుభాకాంక్షలు పండుగ సంధర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు.
కావున రేపు ( సోమవారం ) పత్రిక వేలువడదు.
తిరిగి పునర్ధర్శనం మంగళవారం - ఎడిటర్ -



## ఆదర్శం కోసం పుట్టిన పార్టీ

# టిడిపి

- టిడిపిలో కార్యకర్తలే ఫస్ట్..తరవాతే నాయకులు
- మనమంతా వారసులమే కానీ..నాయకులం కాము
- పార్టీ ఆవిర్భావ వేడుకల్లో చంద్రబాబు వెల్లడి



**అమరావతి, అక్షరవిజేత :** ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ అని... ఎన్టీఆర్ వంటి వ్యక్తి మళ్లీ పుట్టరని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. యువతను రాజకీయాల్లోకి తెచ్చిన నేత ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీకి మనమంతా వారసులమని.. పెత్తందారులం కాదన్నారు.

వివరాలు 2లో



# ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా...

- జీతాలు ఇవ్వడానికే కష్టంగా మారిన పరిస్థితి
- ఓట్ల కోసం ఫ్రీ పథకాలు సరైనవి కావు
- భవిష్యత్‌లో మళ్లీ అప్పులు పుట్టని పరిస్థితి
- ఏకకాలంలో ఎన్నికలు దేశానికి శ్రేయస్కరం
- ఇందిరాగాంధీ ప్రభుత్వాలను కూల్చడంతోనే అడపాదడపా ఎన్నికలు
- విజయవాడ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**విజయవాడ, అక్షరవిజేత :** ఫ్రీ పథ కాలతో ఉద్యోగులకు జీతాలుకూడా చెల్లించలేని దుస్థితికి తెలుగు రాష్ట్రాలు వచ్చాయని, అప్పులు తీర్చే మార్గాలు చూపకపోతే కొత్తగా అప్పులు ఇవ్వని పరిస్థితి రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టు కుంటున్నారు. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థి తికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులు అనే వి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తిం చాలని చురకలు అంటించారు. ప్రభుత్వ ఆస్తుల ను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే.. అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారని గుర్తుంచుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేసే విధానం రావాలి. ఏపీ,

వివరాలు 2లో

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన టిడిపి

- అడిపి అడ్రస్‌ను సవాల్ చేసిన వారే కనుమరుగు
- కోటిమంది సభ్యత్వం కలిగి ఉండడం సామాన్యం కాదు
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ, అక్షరవిజేత :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని.. కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానమని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు టీడీపీలో సముచిత స్థానం కల్పించారని ఉద్ఘాటించారు. దేశంలో చరిత్రలో నిలిచిపోయేలా కోటి మంది సభ్యత్వాలతో నడుస్తున్నది అంటే దానికి కారణం యువనేత లోకేష్ అని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం చంద్రబాబు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఉద్ఘాటించారు. టీడీపీ అడ్రస్‌ను సవాల్ చేసిన

వివరాలు 2లో

# టిడిపి ఆవిర్భావం రోజు చంద్రబాబు ఎక్కడ..?

- కాంగ్రెస్‌లో ఉంటూ..మామ ఎన్టీఆర్‌పై పోటీ చేస్తానన్నారు
- మాజీ మంత్రి అంబటి రాంబాబు సెటైర్లు



**గుంటూరు, అక్షరవిజేత :** టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్ను వేళ మాజీమంత్రి అంబటి రాంబాబు చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజమైన తెలుదేశం కార్యకర్తలకు, అభిమానులకు శుభాకాంక్షలు అని తెలిపారు. టీడీపీ తెలుగు ప్రజలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తేవటానికి పుట్టిన పార్టీ

వివరాలు 2లో




# మయన్మార్‌లో వరుస భూకంపాలు

- భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు
- వేయి దాటిన మృతుల సంఖ్య
- ముమ్మరంగా సహాయక చర్యలు
- భారత్ సాయం అందచేత...ఆపరేషన్ బ్రహ్మాగా నామకరణం

## మొగల్తూరు, చెరుకుపల్లి

# హైస్కూల్స్ అభివృద్ధి

■ పవన్ వినతితో మంత్రి లోకేష్ ఆదేశాలు



**అమరావతి, అక్షరవిజేత :** గ్రామాల అభివృద్ధి స్వరూపం మార్చాలనే దృఢమైన సంకల్పంతో ఉప ముఖ్యమంత్రివ పవన్ కళ్యాణ్ చొరవతో ఈ నెల 28వ తేదీన మొగల్తూరు, పెనుగొండ గ్రామాల్లో చేపట్టిన గ్రామ అభివృద్ధి సభల ప్రతిఫలాలు వెంటనే కనిపిస్తున్నాయి. రెండు సభల్లోనూ గ్రామస్థులు పాఠశాలలను బాగు చేయాలని కోరారు. దీనికి సంబంధించి అధికారులకు వినతులు అందజేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు పవన్ కళ్యాణ్ మొగల్తూరు,

వివరాలు 2లో

# ఎపిలో మండుతున్న ఎండలు

- పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం



వివరాలు 2లో

## మోడీ వచ్చాకను పెరిగిన మొండి బకాయిలు

- ఎగవేత దారుల్లో 28మంది గుజరాత్‌కు చెందినవారే
- సిపిఐ జాతీయా కార్యదర్శి నారాయణ విమర్శలు



వివరాలు 2లో



## మొగల్తూరు, చెరుకుపల్లి హైస్కూల్స్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నిర్దేశంతో అధికా రులు సత్వరం స్పందించారు. మొగల్తూరు జడ్పీ హైస్కూలు సమగ్ర అభివృద్ధికి రూ.1.71 కోట్లు-, పెనుగొండ మండలం, చెరుకువాడ జడ్పీ హైస్కూలు అభివృద్ధి కోసం రూ.1.49 కోట్లతో విద్యాశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అభివృద్ధి సభలో పాఠశాలలను బాగు చేయాలని ప్రజల నుంచి వినతులు అందిన వెంటనే 'మన బడి - మన భవిష్యత్తు' కార్యక్రమం కింద విద్యా శాఖ అధికారులు రెండు పాఠశాలలను సందర్శించి, అక్కడ పెండింగ్ లో ఉన్న పనులు, కావాల్సిన సౌకర్యాలను గుర్తించారు. దీనికి సంబంధించి వెనువెంటనే ఆయా పనులకు ఎంత మేర నిధులు అవసరమవుతాయో ప్రతిపాదనలు సిద్ధం చేసి, నివేదికలు పంపారు. త్వరలోనే ఈ రెండు పాఠశాలల్లోనూ అభివృద్ధి పనులు మొదలు కానున్నాయి. నరసాపురం ఎమ్మెల్యే శ్రీ బొమ్మిడి నాయకర్ గారు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఈ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించనున్నారు.

## మోడీ వచ్చాకను పెరిగిన మొండి బకాయిలు

**- ఎగవేత దారుల్లో 28మంది గుజరాత్‌కు చెందినవారే**

**- సిపిఐ జాతీయా కార్యదర్శి నారాయణ విమర్శలు**



విజయవాడ,మార్చి 29 : కార్పొరేట్ సంస్థలను కాపాడుకోవడానికి ప్రధాని నరేంద్ర మోడీ అబద్ధాలు చెప్పడం విచారకరమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు.. ఒక ప్రముఖ ఛానల్ ప్రధానమంత్రితో నిర్వహించిన సమ్మిట్‌లో దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి లేదని, అభివృద్ధి పెరిగిందని, కాంగ్రెస్ పాలనలో అవినీతి పెరిగిందని చెప్పడం సత్య దూరమని ఆయన అన్నారు. ఎన్. పి. ఎ. కింద 16 లక్షల కోట్లు ఉన్నాయని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ స్వయంగా చెప్పారని, 2014 కంటే ముందు రెండున్నర లక్షల కోట్లు ఉంటే, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 16 లక్షల కోట్లకు అవి చేరుకున్నాయని నారాయణ ధ్వజమెత్తారు.. డబ్బులు ఎగవేతలో ఒక విజయ్ మాల్య తప్ప, 28 మంది గుజరాత్ రాష్ట్రానికే చెందినవారని, ఎక్కువ మొత్తం బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే మొండి బకాయిల పేర్ల మీద కార్పొరేట్ వ్యక్తుల కు డబ్బును మాఫీ చేశారన్నారు. భారతదేశంలో ఉన్న బిలియ నీర్స్ బయటికి వెళ్తామని చెప్పారని, ఇది దేశ సంపద తరలిపో యేది కాదా? అని ప్రశ్నించారు. అభివృద్ధిలో భారతదేశం మూడో స్థానంలో ఉందని చెబుతున్నారని, కానీ 170 దేశాల ఆకలి సూచీలో భారతదేశం 112వ స్థానం ఉన్నదని, పేదల జీవన ప్రమాణాలు పెరగలేదని వాపోయారు. సత్వరమే కేసులు పరిష్కరిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్‌లో ఒక చిన్నారిపై జరిగిన అఘాయిత్యం కేసు 20 రోజులలోనే చర్యలు తీసుకున్నామని చెబుతున్న ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్లుగా ఆర్థిక కేసులు ఎదుర్కొంటూ జగన్ జైలు బయటనే ఉన్నాడని, కోడి కత్తి కేసు, వైయస్ వివేకానంద రెడ్డి కేసులో ఉన్న ముద్దా యికి ఎందుకు శిక్ష పడటం లేదని నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 60 కిలోల గంజాయి స్వాధీనం

**ఏలూరు,మార్చి 29:** ఉంగుటూరు మండలం ఆత్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారితోపాటు అరవై కేజీల గంజాయి, ఎర్టిగా మారుతి కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో ఎస్పీ ఆర్ గంగాధర్ మీడియాతో మాట్లాడుతూ..అందిన సమాచారం మేరకు పొట్టిపాడు టోల్ గేట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ఈనెల 20వ తారీఖున ఎస్సై సురేష్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు.. అనంతరం ఉంగుటూరు తాసిల్దార్ సమక్షంలో పూర్తి తనిఖీలు నిర్వహించి కారులో మూడు బస్తాల గంజాయి బ్యాగులు ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకున్నారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు శివారు సివిడి మామిడికి చెందిన వ్యక్తి వద్ద నుండి గంజాయి తరలిస్తున్నారు.. గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసాం.. అల్లూరి సీతారా మరాజు జిల్లా నుంచి కర్ణాటక రాష్ట్రం తరలిస్తుండగా మార్గ మధ్యలో పొట్టిపాడు టోల్‌గేట్ వద్ద అదుపులోకి తీసుకున్నాం.. 60 కేజీల గంజాయిని, ఎర్టిగా మారుతి కారును పట్టుబడ్డ ముగ్గురు నిందితులను కోర్టులో హాజరు పర్చనున్నట్లు తెలిపారు.



## ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టిడిపి

(మొదటి పేజీ తరువాయి)

'నేను కూడా పార్టీకి అధ్యక్షుడిని.. టీమ్ లీడర్‌ను మాత్రమే. నా చుట్టూ తిరిగితే పదవులు రావు.. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేళ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీలో కార్యకర్తలే ఫస్ట్.. తర్వాతే నాయకులన్నారు. మంచికి మంచిగా ఉంటా.. లేదంటే తాట తీస్తానని హెచ్చరించారు. ఎవరు తప్పు చేసినా శిక్షించాల్సిందే అని అన్నారు. పార్టీలో కొత్తవాళ్లు, పాతవాళ్లు కలిసి పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే పార్టీకి ఓటమి ఉండదన్నారు. కార్యకర్తల్లో జోష్ తగ్గినప్పుడే ఇతర పార్టీలకు కొమ్ములొస్తాయన్నారు. తన జీవితంలో ఓటమిని అంగీకరించనని.. ఏపీని అభివృద్ధి చేసి నెంబర్ 1గా నిలబెడతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసేవారికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డీఎస్సీపై సీఎం కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మేలో తల్లికి వందనం పథకం అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. అంతేకాకుండా రేపు మరో చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి - బంగారు కుటుంబం తీసుకొస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించాలి.. ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. జనాభా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా కనాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. డీపీని లేకుండా చేయాలని చాలా మంది చూశారని.. టీడీపీని నాశనం చేయాలనుకున్నవారు కాలగర్భంలో కలిసిపోయారన్నారు. పార్టీని స్థాపించిన ముహూర్త బలం చాలా గొప్పదని తెలిపారు.తెలుగువారు ఉన్నంత రకు టీడీపీ ఉంటుందని వెల్లడించారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన జెండా టీ-డీపీ అని అన్నారు. అన్ని వర్గాలకు టీ-డీపీ న్యాయం చేస్తుందని చెప్పారు. బీసీలంటే సమాజానికి వెన్నెముక అని గుర్తించిన పార్టీ టీ-డీపీ అని.. పదవుల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన పార్టీ టీ-డీపీ అని.. చరిత్రలో టీ-డీపీ నాటి స్వర్ణయుగం అని చెప్పుకునే రోజులు వస్తాయని అన్నారు. ఏపీని అప్పుల కుప్పగా మార్చి వెళ్లారని మండిపడ్డారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ఆలోచించామని.. రాష్ట్రం కోసం జనసేన, బీజేపీతో జతకట్టామని తెలిపారు. 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో అద్భుత విజయం సాధించామని.. నాడు టీ-డీపీ చేసిన పనులతో ఇప్పుడు తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఐటీ- విప్లవాన్ని తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీయే అని చెప్పుకొచ్చారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. 43వ ఆవిర్భావ వేడుకల్లో పలువురు మంత్రులు, పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ క్రమంలో మంగళగిరి పార్టీ కార్యాలయంలో పండగవాతావరణం నెలకొంది.

## ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా...

(మొదటి పేజీ తరువాయి)

పాలకులు దృష్టి పెట్టాలి. భావితరాల గురించి ఆలోచిం చాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూ డదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని వెంకయ్యనాయుడు అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాముఖ్యత, సవాళ్ళు, ప్రభావం పై విజయవాడలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ న్యాయమూర్తి బి.శివశంకరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతు.. ఒక రాష్ట్రం అడ్డు అదుపు లేకుండా అప్పు తెస్తే తరువాత ప్రభుత్వాలు ఏమైపోవాలి.. అధికారంలోకి రాకముందు, వాగ్దానాల సమయంలో తెలీదు.. అధికారంలోకి వచ్చాక మొదటి తారీఖు జీతాలు ఇవ్వడానికి కుదరదు.. ప్రాజెక్టులు కట్టడానికి డబ్బులు ఉండాలి.. చదువు, వైద్యం మాత్రమే ఉచితం కావాలి.. అనవసరపు ఉచితాలు ఇస్తూ పోతే విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వలేం చేపను పట్టుకోవడ నేర్పించు.. తెచ్చి నోట్లో పెట్టొద్దని వెంకయ్య నాయుడు సూచించారు. రాజకీయాలు విరమించి ప్రజాజీవనంలో మాత్రమే పాల్గొంటున్నా.. రాజ్యాంగంలో ఉన్నత పదవి నుంచి వచ్చాక రాజకీయాలు మాట్లాడకూడదు.. పదవీ విరమణ చేసాను కానీ పెదవి విరమణ చేయలేదని స్పష్టం చేశారు. రాజకీయంగా కనిపించని రాజకీయ అంశాలు మాట్లాడతాను.. ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై అర్థవంతమైన చర్చ జరగాలి.. వ్యతిరేకించే వారు వ్యతిరేకించినా.. ప్రజలు అంటే దేశం ఒక నిర్ణయానికి రావాలి.. పార్లమెంటు ఉభయసభలకు, అసెంబ్లీల సభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అన్నారు. 1952 మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి.. ఆ తరువాత 1967 వరకూ ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగాయి.. అప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు కాదంటున్నారో వారే చెప్పాలని అన్నారు. ఏకకాలం ఎన్నికలు కొత్త ఏమీ కాదు.. ఈ ఎన్నికలు ఒకేసారి జరిగితే కేంద్రానికి లాభం ఉంటుందనే దానిలో పస ఎంతుందో వాళ్ళే చెప్పాలి.. స్థానిక పరిపాలన, జాతీయ పరిపాలన ఎవరు చేయగలరో అందరూ గమనిస్తున్నారు.. జమిలీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రాంతీయ పార్టీలకు ఉపయోగం లేదనే వాదనలో పస లేదని కూడా అన్నారు.. ఒకేసారి ఎన్నికలు జరిగినపుడు అత్యధిక ఓటు శాతం నమోదైంది.. ఇందిరాగాంధీ తనకు నచ్చని రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడంతో ఎన్నికల సమయాలలో మార్పులొచ్చాయని గుర్తు చేశారు. 1982 లో ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు.. రామారావు లాంటి గట్టి నాయకుడు ఉండటంతో 1982లో టిడిపి గెలిచిందన్నారు. మాజీ న్యాయమూర్తి శివశంకరరావు మాట్లాడుతూ.. ఐదేళ్ళకు ఒకసారి ఎన్నికలు వస్తే పెద్ద ఇబ్బంది లేదు.. పదే పదే మధ్యలో ఎన్నికలు వస్తే.. ఎన్నికల కోడ్ ద్వారా చాలా పనులు ఆగిపోతాయి.. చాలామంది సెక్యులర్ భావాలంటూ సమాంతర ఎన్నికలు వద్దంటారు.. ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరగడం సహజమే.. సమాంతర ఎన్నికల వలన ఆర్థికంగా ఇబ్బందులు

## టిడిపి ఆవిర్భావం రోజు చంద్రబాబు ఎక్కడ..?

(మొదటి పేజీ తరువాయి)

అని చెప్పారు.. ఆయన చెప్పిన చరిత్ర మామూలు చరిత్ర కాదు.. టీడీపీ ఆవిర్భవించిన రోజు చంద్రబాబు కాంగ్రెస్ జెండా మోస్తున్నారు.. ఇందిరాగాంధీ ఆజ్ఞాపిస్తే ఆయన మామ చంద్రబాబు మీదే పోటీ చేస్తా అన్నాడు.. ఎన్టీఆర్ పెట్టిన టీడీపీ జెండా పక్కన భారతదేశంలో ఉన్న అన్నీ పార్టీల జెండాలు పెట్టారు.. అధికారంలో లేనప్పుడు సూపర్ సిక్స్ అన్నారు.. వచ్చాక చేయలేమంటున్నారు.. చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలకు పెట్టింది పేరు.. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు వణికిపోయిన లోకేష్.. నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు తాను చేసిన గుర్తుంచుకునే పని చెప్పగల రా.. వైఎస్ఆర్ మీ కన్నా తక్కువకాలం చేసినా ఆయన పేరు చెబితే అనేక కార్యక్రమాలు గుర్తుకు వస్తాయి.. చంద్రబాబు పేరు చెబితే వెన్నుపోటు తప్ప ఏమీ గుర్తు రాదు.. ఈ పార్టీ కాదు ఇంకొక పార్టీ వీటిని తోసేస్తాడు.. రెండెకరాల చంద్రబాబు రెండువేల కోట్లకు పడగలెత్తాడు..చంద్రబాబు కుమారుడు కాబట్టే లోకేష్ మంత్రి అయ్యాడు.. కాంట్రాక్టర్ల కోసం చంద్రబాబు పోలవరాన్ని తాకట్టు పెట్టారు.. సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు పీ4 అంటున్నారు.. అమరావతిని కూడా పరిపూర్ణం చేసే శక్తి చంద్రబాబుకు లేదు.. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా ఇంకా మా ప్రభుత్వం మీదే నిందలు వేస్తారు.. దోచుకోవటం.. దాచుకోవటం తప్ప చంద్రబాబుకు ఏమీ తెలియదు.. ఓటుకు నోటులో టక్కున దొరికిపోయిన చంద్రబాబు.. ఏపీలో ఎన్నికలకు ఇంత ఖర్చు అవుతుంది అంటే అది చంద్రబాబు పుణ్యమే.. ఎక్కడి వెళ్ళినా రెడ్ బుక్ చర్చ జరుగుతుంది అని వ్యంగ్యం చేస్తున్న లోకేష్.. స్కిల్ స్కాం కేసులో చంద్రబాబు జైలుకు వెళ్లిన సమయంలో మీరు ఎన్ని పాట్లు పడ్డారు.. ఎన్నో ఆరోపణలు చేసి వణికిపోయారు.. అంత అహం పనికి రాదు రాజా.. అందరి బుక్ లో నీ పేరే రాస్తున్నారు పసి రాజా.. టీడీపీకి పని చేసిన మాకు పనులు చేయాలని మీ చుట్టూ తిరుగుతున్నారు.. కోర్టులు ఏ విధంగా స్పందిస్తున్నారో చూడాలి.. మీ రెడ్ బుక్ రాజ్యాంగం చూసి భయపడే వాళ్ళు లేరు.. టీ-డీపీని కబ్జా చేసి మాట్లాడుతున్నారు.. అవకాశవాద రాజకీయాలతో నడుస్తున్న పచ్చ పార్టీ.. సింగిల్ గా వస్తే మీరు ఏమీ చేయలేరు అని' అంబటి రాంబాబు వెల్లడించారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన టిడిపి

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తులే ప్రస్తుతం చరిత్రలో అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. తమ కుటుంబానికి రాజకీయంగా అవకాశాలు కల్పించింది టీడీపీ మాత్రమేనని స్పష్టంచేశారు. కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ రథసారథులని... వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఒక ప్రాంతీయ పార్టీగా ఎన్నో విజయాలు సాధించి.. జాతీయ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషించిందని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు వ్యాఖ్యానించారు. తెలుగువారికి జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ గుర్తింపు తెచ్చిందని చెప్పారు. ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు. ఒక ప్రాంతీయ పార్టీలో కోటిమంది సభ్యత్వాలు తీసుకోవడం సామాన్యమైన విషయం కాదన్నారు. కార్యకర్తలకు కేవలం టీడీపీ పార్టీలో మాత్రమే గుర్తింపు లభిస్తుందని తెలిపారు.రాబోయే కాలంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ కలిసి కష్టపడి పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని... దానికోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

## ఎపిలో మండుతున్న ఎండలు

**● పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం**

**అమరావతి,మార్చి 29:** ఎపిలో ఎండలు మండుతున్నాయి. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా 35 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని, 223 మండలాల్లో ఓ మోస్తరు వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే ఎండల తీవ్రత పెరిగింది. శ్రీకాకుళం జిల్లా -6, విజయనగరం-9, పార్వతీపురంమన్యం -12, అల్లూరి సీతరామరాజు-3, కాకినాడ-3, తూర్పుగోదావరి-2 మండలాల్లో తీవ్రవడగాలులు (35) ప్రభావం చూపే అవకాశం ఉంది.ఆదివారం 85 మండలాల్లో వడగాలులు వీచేందుకు అవకాశం ఉందని ఎపి విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 15 మండలాల్లో తీవ్ర వడగాలులు, 90 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. శుక్రవారం ప్రకాశం జిల్లా తాటిచెర్ల, వైఎస్సార్ జిల్లా కమలాపురంలో అత్యధికంగా 42.6 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నంద్యాల జిల్లా ఆలమూరులో 42.5 డిగ్రీలు, తిరుపతి జిల్లా వెంకటగిరిలో 42.2 డిగ్రీలు, అనకాపల్లి జిల్లా రావికమతంలో 42.1 డిగ్రీలు, అన్నమయ్య జిల్లా వతలూరులో 42 డిగ్రీలు, అనంతపురం జిల్లా గుంతకల్లు, పల్నాడు జిల్లా నడిగడ్డలో 41.9 డిగ్రీలు, విజయనగరం జిల్లా నెలివాడలో 41.8 డిగ్రీలు, నెల్లూరు జిల్లా నెల్లూరుపాలెంలో 41.5 డిగ్రీలు, చిత్తూరు జిల్లా నగరి, కర్నూలు జిల్లా ఉలిందకొండలో 41.1 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే నిన్న 181 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు మోత మోగించాయి.




## మయన్మార్‌లో వరుస భూకంపాలు

**● భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు ● వేయి దాటిన మృతుల సంఖ్య ● ముమ్మరంగా సహాయక చర్యలు ● భారత్ సాయం అందచేత...ఆపరేషన్ బ్రహ్మాగా నామకరణం**



**న్యూఢిల్లీ,మార్చి 29:** మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600 మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది.భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలె లో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి.



# ఎత్తిన పసుపు జెండా దించని సైన్యమే మన బలం!







### కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతా
### పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది మా విధానం
### పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించండి
### సంక్షేమ సారథి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న
### టిడిపి ఆవిర్భావ సభలో ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి.:**పసుపు జెండా మనకు ఎమోషన్ 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు చూసాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం.. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టిఆర్.

**కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం**

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేసారు. ఆ ముహూర్తబలం గొప్పది.. పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్. 43ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టిడిపి, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43ఏళ్లుగా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి నా పాదాభివందనం.

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్**

సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు అన్నారు అన్న సిద్ధాంతంతో అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకూ ఎన్నికష్టాలు ఎదురైనా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నాం.దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ - దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది మన పేదల పెన్నిధి చంద్రన్న. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్-తెలుగువారిని ప్రపంచపటంలోపెట్టింది చంద్రన్న. రూ.2 లకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు,మహిళలకు ఆస్తిహక్కు, వృద్ధాప్య పింఛను లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికి పరిచయం చేసింది టిడిపి.చదువుకున్న యువతకు సీట్లు ఇచ్చింది టిడిపి. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసింది టిడిపి బిసిలకు ఆర్థిక,రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది టిడిపి. కుల వివక్ష లేకుండా చేసింది టిడిపి.

**మనకు గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు!**

మనకి గల్లీ పాలిటిక్స్ తెలుసు - ఢిల్లీ పాలిటిక్స్ తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది.కేంద్రప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్థానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టిడిపి. అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతి చేయడం లో మన కృషి ఉంది. జిఎంసి బాలయోగి గారిని పార్లమెంట్ కు మొదటి దళిత స్పీకర్ చేసింది మనమే.అంబేద్కర్ గారికి భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించాం. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడం లో కీలక పాత్ర పోషించాం.తెలుగుదేశం జెండా పీకేస్తాం అని ఎంతో మంది వచ్చారు. అలాంటి వారు అడ్రెస్స్ లేకుండా పోయారు.

**అరాచకానికి ఎదురొడ్డాం...ప్యాలెస్ లు బద్దలుగొట్టాం**

2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుండి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు. అయిదేళ్లు గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం. మన దేవాలయం పై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్ల కే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్ లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించాం. ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది.

**పేదరికం లేని సమాజమే టిడిపి లక్ష్యం**

పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. రూ.200 పెన్షను రెండు వేలు చేసింది మనమే. ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తుంది మనమే. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తుంది మనమే. దీపం పథకం కింద ఉచితంగా సుమారుగా కోటి సిలిండర్లు అందజేశాం. 16,347 పోస్టులతో త్వరలోనే డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన 177 హామీల్లో పూర్తి స్థాయిలో అమలు చేసినవి 55, పాక్షికంగా అమలు చేసినవి 49 అంటే దాదాపు సగానికి పైగా హామీలు అమలయ్యాయి. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం.త్వరలోనే పి4 కార్యక్రమం కూడా ప్రారంభం కాబోతుంది.

**కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తాం**

తెలుగుదేశం పార్టీ లో కార్యకర్తే అధినేత. ఈ మాట నేను ఊరికే అనడం లేదు. దేశంలో కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఒకే ఒక్క పార్టీ టిడిపి. మంచి చేస్తే మెచ్చుకుంటారు. తప్పు చేస్తే తాట తీస్తారు. కోటి సభ్యత్వాలు అనేది ఒక ప్రాంతీయ పార్టీకి అసాధ్యమైన రికార్డు. దాన్ని మనం సాధించాం. కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేశాం. ఏపీలో... 1 కోటి 53 వేల 551 సభ్యత్వాలు, తెలంగాణాలో... 1,78,041 సభ్యత్వాలు.. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు మొత్తం... 1 కోటి 2 లక్షల 35 వేల 857 సభ్యత్వాలు నమోదయ్యాయి. ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాం. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటివరకు సుమారు రూ.140 కోట్లు ఖర్చు చేసింది టిడిపి. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తాం. 2004లో ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదివించి ఉద్యోగాలకు వచ్చేవరకు నిలబడింది చంద్రబాబు. పాదయాత్రలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను కలిశా. ప్రస్తుతం వారు వివిధ కంపెనీల్లో ఉన్నతస్థాయికి చేరారు. దేశ చరిత్రలో ఏ పార్టీలో అది జరగలేదు. అలాంటి నాయకుడు అధ్యక్షుడిగా ఉండటం మన అదృష్టం.

**పనిచేసే వారికి ప్రమోషన్ ఇస్తా**

కార్యకర్తల కోసం నేను బయట ఎంత పోరాడతానో పార్టీలో కూడా అంతే పోరాడతాను. నా లక్ష్యం ఒక్కటే పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే. గ్రామ స్థాయి నాయకుడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలి అనేది నా కోరిక. పార్టీ ముందు ఒక ప్రతిపాదన ఉంచాను. రెండు టర్మ్ లు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఒక టర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలి. ఇది జరిగితే పార్టీలో కదలిక వస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా 4వసారి పనిచేస్తున్నా. పార్టీలో ప్రక్షాళన నాతోనే మొదలు పెట్టండి. యువకులకు రాజకీయాల్లోకి రావాలనే కోరిక వస్తుంది. నా స్టయిల్ ఒక్కటే... సీనియర్లను గౌరవిస్తా ... పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా. పార్టీ మరో నలభై ఏళ్లు బ్రతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి. దానికి అందరి సహకారం కావాలి. పనిచేసిన వారికే పదవి అనేది నా విధానం. నాయకుల చుట్టూ కాదు ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు ఇస్తాం. పార్టీలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేస్తాం. త్వరలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం.

**రెడ్ బుక్ పేరు చెబితే కొందరికి గుండెపోటు**

ఇక ఎక్కడికి వెళ్లినా అందరూ రెడ్ బుక్, రెడ్ బుక్ అంటున్నారు. రెడ్ బుక్ గురించి నేను మాట్లాడాల్సిన అవసరం లేదు. రెడ్ బుక్ పేరు చెప్పగానే కొంతమందికి గుండెపోటు వస్తుంది. కొంతమంది బాత్‌రూం లో జారిపడి చేతులు విరగ్గొట్టుకుంటున్నారు. అర్థం అయ్యిందా రాజా. అధికారంలో ఉన్నాం అని గర్వం వద్దు, ఇగో వద్దు. అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం. ప్రజల ఆశీస్సులు ఉంటేనే మనం ఉంటామన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలి, ప్రజల మనసు గెలిచేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు నిరంతరం శ్రమించాలని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు





**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్, పార్టీ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్ మండలంలోని జగన్నాధపురం, నవాబుపాలెం, ఆరుల్ల, నందమూరు, పెంటపాడు మండలంలోని కే పెంటపాడు, ఆకు తీగ పాడు, పరిమళ గ్రామాలలో స్థానిక నాయకులు పార్టీ జెండా ఎగరేసి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావుకు ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత టిడిపికే దక్కుతుంది అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వలవల బాబ్జి, పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు, టైలర్ ఫెడరేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆకాశపు స్వామి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళి, ఎరు బండి సతీష్, కిలాడి సాయి, లోకనాథ ఉమా శంకర్, జగన్నాధపురం మాజీ ఎంపీటీసీ టిడిపి జిల్లా అధికారి ప్రతినిధి ముత్యాల సత్యనారాయణ, గ్రామ అధ్యక్షులు తానికిమణికంఠ, సందీప్, ఉప సర్పంచ్ గూడవల్లి శ్రీనివాస్, సొసైటీ మాజీ అధ్యక్షులు వీరభద్రరావు, వెలిగట్ల రాము, పునుగుమాటి గంగరాజు కొయ్య సురేష్, పాతూరి రాంప్రసాద్ చౌదరి పాల్గొన్నారు.

# బుల్లా కు డాక్టరేట్...



**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:**విజయవాడ ప్రభుత్వ ఠాగూరు గ్రంథాలయంలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక, సేవా సంస్థ దుగ్గిరాల పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా స్మారక పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పరిషత్తు 37వ వార్షికోత్సవం, ఉగాది సందర్భంగా జాతీయస్థాయి ఉగాది కవి సమ్మేళనం, మహాకవి జాషువా విశిష్ట పురస్కారాలు, గౌరవ డాక్టరేట్స్ తదితర ప్రధానోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా మంగళగిరి చెందిన ఆంధ్రప్రదేశ్ చర్మకార సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావుకు సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. పరిషత్తు అంతర్జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పీ యోహాను చేతుల మీదుగా రాజారావుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బుల్లా మాట్లాడుతూ సుమారు 45 సంవత్సరాల నుంచి దళిత సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలు, 40 సంవత్సరాల నుంచి విజిలెన్స్ పత్రిక సంపాదికునిగా చేస్తున్న సేవలను గుర్తించి తనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన పరిషత్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2026 సంవత్సరంలో పద్మశ్రీ అవార్డుకు ప్రయత్నిస్తానని, ఈ గౌరవ డాక్టరేట్ పద్మశ్రీ రావడానికి తొలిమెట్టుగా భావిస్తున్నానన్నారు. బుల్లాకు గౌరవ డాక్టరేట్ రావడం పట్ల తాడికొండ నియోజకవర్గ ఎస్సీ ఎస్టీ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు చీలి మస్తాన్, విజయవాడ మైనార్టీ నాయకులు మీర్ అఫ్జల్ హర్షం వ్యక్తం చేశారు. బుల్లా భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి ఎస్సై శివాంజల్

**అక్షర విజేత మంత్రాలయం:**

మంత్రాలయం మండల కేంద్రంలో శ్రీ రాఘవేంద్ర స్వామి పుణ్యక్షేత్రం నందు ఉన్న ఆటో డ్రైవర్లు కార్ డ్రైవర్లు కు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై శివాంజల్ సూచించారు. శనివారం రాఘవేంద్ర స్వామి మఠం ప్రధాన ముఖ ద్వారం ముందు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ అవగాహన కల్పించి. దేవస్థానానికి వచ్చు భక్తులు వారికి ఆటంకం కలిగించకుండగా ఆటోలలో పరిమితికి మించి ఎక్కువ మంది ఎక్కించకుండగా. అలాగే ఆటోలు కారులు ఎక్కడపడితే అక్కడ రోడ్డుపై ఆపుకోకుండా పార్కింగ్ ప్లేస్ లో ఆపుకోవాలి తగిన జాగ్రత్తలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీ గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు



# ఉగాది శుభాకాంక్షలు : ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి



**అక్షరవిజేతఆత్మకూరు:**ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి విశ్వావసు నామ ఉగాది సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ అంటేనే షడ్రుచుల సమ్మేళనం అని అన్నారు.చిరు వేపపూత, మామిడి కాత, పులుపులో పులకింతతో పాటు ఆరు రుచలతో ఆనందంగా ఆరంభించే ఈ తెలుగు నూతన సంవత్సరాన్ని అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఉప్పులో ఉండే గుణం మన జీవితంలో ఉత్సాహానికి, వేపపూతలోని చేదు మన జీవితంలో బాధ కలిగించే అనుభవాల గురించి చింతలోని పులుపు మనం నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులను, మామిడి ముక్కలలోని వగరు వంటి రుచులు కొత్త సవాళ్ల గురించి క చివరగా కారం మనల్ని సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులను గుర్తు చేస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ ఆనందాల ఈ తెలుగు నూతన సంవత్స రాదిని ఆనందంగా జరుపుకోవాలని ఆయన అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలియచేశారు.ం

# సీతానగరం రైల్వే యార్డ్ లో ఉరేసుకుని గుర్తుతెలియని వ్యక్తి మృతి

### రైల్వే ట్రాక్ పక్కన ఉన్న పాడుబడిన క్వార్టర్స్ లో ఘటన



**అక్షర విజేత ప్రతినిధి తాడేపల్లి:**ఆర్పీఎఫ్ పోలీసుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న తాడేపల్లి ఎస్సై జె.శ్రీనివాసరావు ఘటన జరిగి సుమారు వారం రోజులు కావచ్చని భావిస్తు న్నారు గుర్తు పట్టడానికి వీలు లేకుండా కుళ్ళిన మృతదేహం సీతానగరం విఆర్వో ప్రభాకర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన ఎస్సై శ్రీనివాసరావు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది సాయం తో,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎయిమ్స్‌కి తరలించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు

# మండల కేంద్రంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండల కేంద్రంలోని సెంటర్లో శనివారం నాడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఆంధ్ర రాష్ట్ర దేవోదయ ధర్మోదయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సూచన మేరకు మర్రిపాడు మండల టిడిపి అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులతో కలిసి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు తెలుగుతమ్ముళ్లు భారీ ఎత్తున పాల్గొని ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జనార్ధన్ నాయుడు తెలుగుదేశం పార్టీ ఆవశ్యకత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు గాలి బోయిన.లక్ష్మీ నరసయ్య యాదవ్,యలగాల.వెంకటేశ్వర్లు,కృష్టపాటి.మధుసూదన్ రెడ్డి,పాలెం.పోలయ్య, మల్లు.స్వాతి, మల్లు.వేంకటేశ్వర రెడ్డి,మాడుపురు.చంద్రబాబు, అరికట్ల.పుల్లయ్య, గంగినేని. శ్రీనివాసులు,శాఖాపురం.సురేష్, కన్నెమరకల.చిన్నవెంకటేష్ కోడూరు.బ్రహ్మయ్య, ఇమామ్‌ఖాసిం,తమటం.ఈశ్వర్ రెడ్డి,యల్లంరాజు.కొండయ్య కోట.విజయభాస్కర్ రెడ్డి, గుమ్మ.రవీంద్ర రెడ్డి,ఎస్ డి .గౌస్బాషా,గూడల.శ్రీను,అన్నవరపు శ్రీకాంత్ రెడ్డి,మస్తాన్, డబ్బుగొట్టు.తిరుపతి,ఇస్మాయిల్,హర్ష,సతీష్,హజరత్,హజరత్,శ్రీకాంత్, బ్రహ్మయ్య,,ఎంపులూరి రమేష్,నిరంజన్, తెలుగు దేశం కార్యకర్తలు,మరియుఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు



**అక్షర విజేత, దేవరపల్లి :**దేవరపల్లి మండలంలో కార్పోరేషన్ సబ్సిడీ ఋణములకు సంబంధించి అభ్యర్థులకు శనివారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ వేణుగోపాల్ రెడ్డి ఇంటర్వ్యూలు నిర్వహించారు ఈ ఇంటర్వ్యూలకు మండలంలోని కురుకూరు ,కృష్ణంపాలెం ,ధుమంతునిగూడెం ,దుద్దుకూరు,గౌరిపట్నం ,చిన్నాయిగుడెం ,బందపురం మరియు దేవరపల్లి గ్రామా పంచాయితీల నుండి 629 మంది దరఖాస్తు చేసుకున్నారని ఇంటర్వ్యులు 316 దరఖాస్తుదారులు హాజరయ్యారని . మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ వేణుగోపాల్ రెడ్డి తెలియచేశారు. బ్రాంచ్ మేనేజర్ ,యూనియన్ బ్యాంకు ,గౌరిపట్నం చిన్నాయిగూడెం వారు ఇంటర్వ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కుసుమ పాల్గొన్నారు.



# పాస్టర్ ప్రవీణ్ హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాలి





**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** క్రిస్టియన్ చర్చి పాస్టర్ ప్రవీణ్ ను అతి దారుణంగా హత్య చేసి రోడ్డు ప్రమాదంగా కొందరు అగంతకులు చిత్రీకరించి మృతదేహాన్ని రోడ్డు పక్కన పడేశారని.. ఇది రోడ్డు ప్రమాదం కాదు హత్య అని దుస్సాహసానికి పాల్పడిన హంతకులను వెంటనే శిక్షించాలని పాస్టర్ మన్నేపల్లి ప్రసాద్,పాస్టర్ కన్నె మరకల వెంగయ్య డిమాండ్ చేశారు. క్రైస్తవ సోదరులు మర్రిపాడు సెంటర్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించాడం జరిగింది.వీరికి సిపిఎం పార్టీ నాయకులు మూలివెంగయ్య మరియు ఎస్.డి రహంతుల్లా మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా పాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ ఎంతోమంది పేదలకు అండగా ఉండి తన సంపాదనలో వారికి కొంత కేటాయిస్తూ సహాయం చేస్తూ వచ్చారని.. అటువంటి మంచి వ్యక్తిని హత్య చేయడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవులు, హిందువులు,ముస్లింలు అందరూ అన్నదమ్ముల వలె ఐకమత్యంగా సమానమైన భావనతో మెలగాల్సిన ప్రజలు అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ఒకరినొకరు హత్య చేస్తున్నారని.. ఇటువంటి అసాంఘిక దురాచారం సరైన విధానం కాదని ఆయన ఖండించారు. సోదర భావనతో మెలగాల్సింది పోయి ఒకరినొకరు హత్య చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.పోలీసులు ఈ కేసును వేగవంతంగా చేదించి అంతకులకు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చర్చిలకు పాస్టర్లకు ప్రభుత్వం రక్షణ కల్పించే విధంగా చూడాలని వారు కోరారు.అనంతరం తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు క్రైస్తవ సోదరు లు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**అక్షర విజేత, దేవరపల్లి:** తెలుగు జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని దేవరపల్లి మండలం టిడిపి అధ్యక్షుడు ఆండ్రు అనిల్ కొనియాడారు. దేవరపల్లి బస్టాండ్ వద్దతెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆండ్రు అనిల్ ఈ కార్యక్రమంలో దేవరపల్లి తెలుగుదేశం నాయకులు గన్నిమని హరికృష్ణ సీనియర్నాయకులు కాట్రుభీమరాజు కొండపల్లి దొరయ్య ఉప్పులూరురామారావు ముళ్ళపూడి దొరాజి,పెనుముత్స సుబ్బరాజు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలి

**సివిల్ సప్లై డిఎం టి రాధిక**




**అక్షర విజేత, దేవరపల్లి:** దేవరపల్లి. కరుటూరి ఫంక్షన్ హాల్, నందు దాన్యం కొనుగోలు కు సంబంధించి శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం టి.రాధిక, డిసిఒఎం.జగనాధరెడ్డి, ఏఎస్ఓ ఎం.నాగాంజనేయులు,ఏ డి ఏ జయ రామలక్ష్మి ఎస్.జయరామ లక్ష్మి,. సివిల్ సప్లైస్ డి ఎం టి.రాధిక మాట్లాడుతూ 2024-2025 రభీ కాలమునకు గాను వాట్సాప్ అడ్వాన్స్ షెడ్యూలింగ్ చేయాలని దాన్యం కొనుగోలు లో ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చూడవలసిన భాద్యత ఆర్.ఎస్.కె. సిబ్బంది పై ఉంటుందని తెలియచేసినారు. ఏఎస్ఓ ఎం.నాగాంజనేయులు మాట్లాడుతూ గన్ని బాగ్స్ ఆన్ లైన్ లో ఎన్ని గన్నిస్ వచ్చాయో తెలియపర్చలాని అవి టెక్నికల్ అసిస్టెంట్ లు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయకపోవుట మిల్స్ లాగిన్ అయినట్లు కనబడుట లేదని పలు ఆరోపణలు వస్తున్నందున దయచేసి గన్నిస్ ను ఆన్ లైన్ లో చేయవలసిందిగా తెలియచేసియున్నారు. డిసిఒ ఎం.జగనాధరెడ్డి పి.ఎస్.సి.ఎస్ లకు ఎమౌంట్ త్వరగా రిలీజ్ అయ్యేవిధముగా చూస్తామని రభీ సీజన్ ను విజయవంతముగా పూర్తి చేయవలసిందిగా తెలియచేసినారు. ఏడిఏ ఎస్.జయరామ లక్ష్మి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు మీకు ఎంతగానో ఉపయోగపడతాయని సర్క్యులర్ నెం. 19 క్షుణ్ణముగా చదివి సదరు సర్క్యులర్ లోని విషయములను తూ చా తప్పకుండా పాటించాలని సూచించినారు. శిక్షణలోపాల్గొన్నవారు వారికి గల సందేహాలను పూర్తి స్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి, గోపాలపురం, నల్లజర్ల మండలాలు కు చెందిన తాసిల్దార్లు, ఎం ఏ ఓ లు, సివిల్ సప్లై డీటీలు, వి. ఏ ఏ లు, సొసైటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు..

**కలెక్టర్.కె.వెట్రిసెల్వి**



**అక్షరవిజేత.,ఏలూరు:-**జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.తెలుగువారి తొలి పండగ అయిన ఉగాదిని జిల్లా ప్రజలు ఆనందంతో నిర్వహించు కోవాలని ఆకాంక్షించారు. శ్రీ విశ్వవసు నామ సంవత్సరంలో ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, వెల్లువిరియాలని కోరారు.

# ప్రజల ఆకాంక్షలు తీర్చడానికి పుట్టిన పార్టీ తెలుగుదేశం





**ఆత్మగౌరవం పార్టీ నినాదం...తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుంది**
**మహనీయుడి విజన్ టీడీపీ...**
**సంక్షేమ పథకాలను పరిచయం చేసింది టీడీపీనే**
**పార్టీనే ప్రాణంగా భావించే పసుపు సైన్యానికి పాదాభివందనం చేస్తున్నా**
**ఆటుపోట్లు, సవాళ్లు ఎదురైనా కార్యకర్తలు జెండా వదల్లేదు.. ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుపెట్టుకుంటా**
**పార్టీకి మనమంతా వారసులం.. పెత్తందారులం కాదు**
**83 రోజుల్లో కోటి సభ్యత్వాలు ఒక అసాధారణ రికార్డ్**
**ఎన్నికల హామీలన్నీ నెరవేర్చుతాం**
**తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు**
**పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్కు నివాళి, అనంతరం కార్యకర్తలు, నేతలతో కలిసి జెండా ఎగురవేసిన సీఎం**

**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:** రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక పెను సంచలనమని టీడీపీ అధినేత, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసమే టీడీపీ పుట్టిందన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత ప్రపంచం లో ఒక్క తెలుగుదేశానికే దక్కిందని తెలిపారు.నాడు రాష్ట్రంలో పరిస్థితులు చూశాక హైదరాబాద్ వేదికగా తెలుగుదేశం పార్టీ పెడుతున్నట్లు ఎన్టీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. టీడీపీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి వ్యవస్థాపకులు ఎన్టీఆర్కు నివాళి అర్పించారు. అనంతరం జెండా ఎగురవేసి కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు.

**రాజకీయాలకు కొత్త నిర్వచనం ఇచ్చిన ఎన్టీఆర్**

టీడీపీ స్థాపనకు ముందు రాజకీయాలంటే పెత్తందారీ వ్యవస్థ. చదువురాని వారిని ముందుపెట్టి కొందరు పెత్తనం చేసేవారు. విద్యావంతులను రాజకీయాల్లోకి తెచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. రాష్ట్రం బాగుండాలంటే యువరక్తం రావాలని ఆయన ఆలోచించారు. అప్పటివరకూ పాలనకే ప్రభుత్వాలు పరిమితం కాగా ఎన్టీఆర్ వచ్చాక సంక్షేమానికి శ్రీకారం చుట్టారు. తెలుగువారు ఉన్నంత వరకూ టీడీపీ ఉంటుంది. మనందరం పార్టీకి వారసులమేగానీ పెత్తందారులం కాదు. ఎన్నో పార్టీలు వచ్చాయి... కనుమరుగయ్యాయి. అన్ని రాజకీయ పార్టీలకంటే టీడీపీ భిన్నంగా పనిచేసింది కాబట్టే నిలబడింది. టీడీపీని లేకుండా చేస్తామని విర్రవీగినవారు కాలగర్భంలో కలిసిపోయారు. టీడీపీ స్థాపించిన ముహూర్తబలం, సంకల్పం చాలా గొప్పది. చరిత్రలో తెలుగుదేశం నాటి స్వర్ణయుగం అని చెప్పుకునే రోజులు శాశ్వతంగా వస్తాయి. 43 సంవత్సరాలుగా పార్టీకి ఎన్నో సంక్షోభాలు వచ్చాయి. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా తీసుకున్నాం. సవాళ్లు అధిగమించామంటే అందుకు కార్యకర్తల అండదండలే కారణం. పార్టీయే ప్రాణంగా బతికే పసుపు సైనికులందరికీ మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నాను. ప్రజల కోసం చేసిన పనులే ఎన్టీఆర్ను యుగపురుషుణ్ణి చేశాయి.

**తెలుగువారి ఆత్మ గౌరవం టీడీపీ**

తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం. ఎవరైనా చరిత్ర రాస్తే టీడీపీ ఆవిర్భావానికి ముందు తర్వాత అని రాయాలి. తెలుగువారిని అభివృద్ధి పథంలో నడిపించిన పార్టీ టీడీపీ. తెలుగు వారి ఆత్మవిశ్వాసం చాటిన జెండా టీడీపీ. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన జెండా టీడీపీ. ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా టీడీపీ. రైతుల వెన్నంటే ఉండి కన్నీరు తుడిచిన జెండా టీడీపీ. సామాజిక న్యాయం చేస్తున్న జెండా టీడీపీ. భావితరాలకు అండగా నిలిచే జెండా మన పసుపు జెండా. పసుపు జెండాకు ఒక విశిష్టత ఉంది. అన్నదాతలకు అండగా నాగలి, కార్మికులకు, పారిశ్రామిక ప్రగతికి చిహ్నంగా చక్రం, నిరుపేదలకు నీడ అందించేందుకు ఇల్లు... ఈ విశిష్టతలు మన జెండాలో మాత్రమే కనిపనిస్తాయి.

**టీడీపీ స్థాపనతో బలహీన వర్గాలకు రాజకీయ అధికారం**

అప్పుడే పార్టీ స్థాపించి 43 ఏళ్లు గడిచిపోయాయా అనిపిస్తోంది. టీడీపీ వచ్చాకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు రాజకీయ అధికారం వచ్చింది. ఒకప్పుడు బీసీలంటే లెక్కలేనితనం ఉండేది. రాజకీయ గుర్తింపు ఉండేది కాదు. బీసీలంటే సమాజానికి వెన్నుముక అనే గుర్తింపు తెచ్చాం. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మరింత పైకి తెస్తాం. మొన్నటి ఎన్నికల్లో అన్న వర్గాలు, అన్ని కులాలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తూ సీట్లు ఇచ్చాం. భవిష్యత్ లోనూ ఏ కులం కూడా మాకు అన్యాయం జరిగింది అనే మాట రాకుండా అందరికీ న్యాయం చేస్తాము. ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకున్నాము.

**కార్యకర్తలే టీడీపీకి బలం**

నా ప్రాణసమానమైన తెలుగుదేశం కార్యకర్తలకు పాదాభి వందనం చేస్తున్నాను. ఆనాడు ఎన్టీఆర్ చైతన్యరథంతో వీధుల్లోకి వెళితే 9 నెలలు ఆయనకు అండగా రాత్రింబవళ్లు కార్యకర్తలు పనిచేశారు. వస్తున్నా మీకోసం పాదయాత్రలో భాగంగా 208 రోజులు, 2,817 కిలోమీటర్లు నేను పాదయాత్ర చేస్తే నాకు అండగా నిలబడ్డారు. యువగళం పేరుతో నారా లోకేష్ 226 రోజులు, 3,112 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. 2024లో అధికారంలోకి రావడానికి దోహదం చేసిన యువగళానికి కార్యకర్తలు నీరాజనం పలికారు.

**జాతీయ రాజకీయాల్లో చెరగని ముద్ర టీడీపీది**

టీడీపీ ప్రాంతీయ పార్టీ మాత్రమే కాదు. జాతీయ భావాలు ఉండే దేశభక్తి కలిగిన పార్టీ అవకాశాలు మనకు వచ్చాయి. నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యక్తి ఎన్టీఆర్. యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం. ఎన్డీఏ 1, ఎన్డీఏ టూలో అలాగే ప్రస్తుతం కేంద్రంలోనూ టీడీపీ కీలకపాత్ర పోషిస్తోంది . దేశంలో మరే పార్టీకి దక్కని విధంగా పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా టీడీపీ పనిచేసింది. బాబా సాహెబ్ అంబేద్కర్ కి భారతరత్న రావడంలో ఎన్టీఆర్ కీలకపాత్ర పోషించారు. విద్యుత్ సంస్కరణలు తెచ్చింది టీడీపీనే. మౌలిక సదుపాయాల్లోనూ సంస్కరణలకు నాంది పలికాం. విద్యా సంస్కరణలు తెచ్చాం. టీడీపీ ముందుచూపుతోనే సంపద సృష్టి సాధ్యమైంది. ఆనాడు టీడీపీ ప్రారంభించిన పనుల వల్ల దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

**కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారు**

టీడీపీ మొదటినుంచి కార్యకర్తల కోసం ఆలోచించిన పార్టీ. ఒక కార్యకర్తను నడిరోడ్డుపై చంపినప్పుడు ఎంతో బాధపడ్డాను. నేను నిద్రపోని రోజులున్నాయి. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల పిల్లలను చదివించే బాధ్యత తీసుకున్నాం. ఎన్నో సవాళ్లు వచ్చాయి.43 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో మీ త్యాగా లు చూశాను. మీ కష్టాలు చూశాను. మీ ధైర్యసాహసాలు చూశాను. 2019- 24లో మీరు పడిన బాధలు చూశాను. మీ ఆస్తులను ధ్వంసం చేశారు.టీడీపీని వదిలేస్తే నీ ప్రాణం ఉంటుం దని చంద్రయ్య మెడపై కత్తి పెట్టారు.. కానీ నా ప్రాణం పోయినా పర్లేదు టీడీపీ జెండా వదలను అని తుదిశ్వాస వదిలాడు. మీ త్యాగాలను నేను మరిచిపోలేను. గత పాలకులు విష సంస్కృతి తెచ్చారు. కార్యకర్తల త్యాగాలు గుర్తుంచుకుంటాం. నేను బయటకువస్తే కిలోమీటర్ల కొద్దీ పరుగెత్తిన కార్యకర్తలు ఉన్నారు. రాజకీయ కక్షలకు టీడీపీ దూరం. అదే సమయంలో మంచికి మంచి.. ఎవరైనా చెడు చేసి తప్పించుకోవాలంటే తాట తీస్తాం. కార్యకర్తలు హుషారుగా ఉంటే టీడీపీకి ఓటమి లేదు. కార్యకర్త ల్లో జోష్ తగ్గితే విపక్షాలకు కొమ్ములు వస్తాయి. కుటుంబ పెద్దగా మిమ్మల్ని ఆదుకునే బాధ్యత తీసుకుంటాం. కార్యకర్త ఫస్ట్... నాయకుడు తర్వాత. నాయకులు వస్తుంటారు. కానీ కార్యకర్తలు శాశ్వతంగా ఉంటారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చిన టీడీపీ జనరల్ సెక్రటరీ నారా లోకేష్, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను..

**ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం**

దగా పడ్డ ఏపీని నిలబెట్టి, రాష్ట్రాన్ని పునర్ నిర్మించాలని టీడీపీ, బీజేపీ, జనసేన కలిశాయి. 93 శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. మనపై ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అప్పులు చేసి సంక్షేమం ఇస్తే కొన్నాళ్లకు ఆగిపోతాయి. గత పాలకులు రూ.9 లక్షల 74 వేల కోట్ల అప్పులు మిగిల్చారు. అభివృద్ధి ఆగిపోయే పరిస్థితి వచ్చింది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది. రూ.200 పింఛన్ రూ.2000 వేలకు పెంచాం. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏడాదికి రూ.250 చొప్పున రూ.వెయ్యి పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకున్నారు. కానీ మనం అధికారంలోకి రాగానే ఒకేసారి రూ.3 వేలు నుంచి రూ.4 వేలకు పింఛను పెంచాం. దివ్యాంగుల పింఛను రూ.6000కు పెంచాం. డయాలసిస్ రోగులకు రూ.10000 ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 ఇస్తున్నాం.ఇదంతా కేవలం మానవత్వం తోనే చేస్తున్నాం.పింఛన్లకు ఏడాదికి రూ.33వేల కోట్లు వెచ్చిస్తు న్నాం. అన్నా క్యాంటీన్లు పెట్టాం, దీపం 2 కింద ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఏప్రిల్ , మే నెలలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం అందిస్తాం. మత్స్యకారులకు రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. గత ఐదేళ్లలో నిలిపేసిన అమరావతి, పోలవరం పనులు తిరిగి ప్రారంభించాం

# తెలుగుదేశం పార్టీకి బలం, బలగం కార్యకర్తలే : పాలిట్ బ్యూరో సభ్యులు, హోంమంత్రి అనిత







**"నాయుడు డే"ని ప్రకటించిన అమెరికాలోని ఇల్లినాయిస్ గవర్నర్ జిమ్ ఎడ్గార్**
**అలుపెరగని నాయకుడు చంద్రబాబుకి వయసు కేవలం నంబరే**
**హైటెక్ సిటీ,ఎయిర్ పోర్ట్,ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణాలు విజనరీ లీడర్ బాబు చలువే**
**2047 విజన్ కు అమరావతి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుంది**
**ప్రజాసేవలో తండ్రికి తగ్గ తనయుడు, తాతకు తగ్గ మనవడు లోకేష్**
**అవమానాలు, సంక్షోభాలెన్నొచ్చినా పసుపుజెండా రెపరెపలు**
**పేదరిక నిర్మూలన ,తలసరి ఆదాయం పెంపు లక్ష్యంగా ఉగాదికి పీ4 విధానం**

**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:**తెలుగుదేశం పార్టీకి బలం, బలగం కార్యకర్తలేనని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అవమానాలు, సంక్షోభాలెన్నొచ్చినా పసుపుజెండా రెపరెపలా డుతూనే ఉంటుందని ఆమె స్పష్టవ చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో 43వ టీడీపీ ఆవిర్భావ వేడుకలకు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అనిత హాజరయ్యారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రజలకు 2047 నాటికి ఏం కావాలి.. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధి ఎలా జరగాలి అని ప్రణాళికలు వేసుకుంటూ ప్రతి ఒక్కరి భవిష్యత్ మార్చే దిశగా శ్రద్ధగా రాసుకుంటున్నవ్యక్తి చంద్రబాబు అన్నారు. మనకు ఏం కావాలో ఆలోచిస్తూ ఏజ్ ఈజ్ జస్ట్ ఏ నంబర్ అంటూ నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అని చెప్పారు. "నేను కమ్యూనిస్టునో.. సోషలిస్టునో.. క్యాపిటలిస్టునో కాను.. ప్రజల మేలు కోరే హ్యూమనిస్టును" అని ఆనాడు ఎన్టీఆర్ చెబితే..ఆ మాటలను తూచా తప్పకుండా పాటిస్తూ.. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న చంద్రబాబు తనకి తండ్రి సమానులన్నారు. అమెరికాలోని ఇల్లినాయిస్ గవర్నర్ జిమ్ ఎడ్గార్ చంద్రబాబు దార్శనికతకు నిదర్శనంగా "నాయుడు డే"ని ప్రకటించిన విషయాన్ని హోంమంత్రి గుర్తుచేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు విజన్-2020 అన్నప్పుడు నవ్వారు .. ఇప్పుడు ఫలాలను కళ్లారా చూస్తున్నారన్నారు. హైటెక్ సిటీ,ఎయిర్ పోర్ట్,ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణాలు సహా హైదరాబాద్ అభివృద్ధి విజనరీ లీడర్ బాబు చలువేనన్నారు. పేదరిక నిర్మూలన , తలసరి ఆదాయం పెంపు లక్ష్యంగా పీ4 విధానాన్ని ఉగాది సందర్భంగా ప్రారంభించబోతున్నారని హోంమంత్రి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్- 2047 కు అమరావతి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలవడం ఖాయమని తెలిపారు. తరాలు మారినా చరిత్రలో అమరావతి పేరు వినగానే చంద్రబాబే గుర్తొచ్చేలా అభివృద్ధి చేసి చూపుతారన్నారు. 2020 విజన్ గురించి మాట్లాడుకునే సమయానికి తానొక సాధారణ స్టూడెంట్ అని ఆ కల తీరే సమయానికి మహిళా అధ్యక్షురాలిగా చంద్రబాబు పక్కన కూర్చునే స్థాయికి ఎదిగానన్నారు. అదే చంద్రబాబు గారి దార్శనికతకు ఉదాహరణ అన్నారు. ప్రతిపక్షమైనా, అధికారంలో ఉన్నా ప్రతి క్షణం ప్రజలకోసమే తపించే వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు. కసరత్తు చేసి ప్రణాళికతో వెళ్లినా తన శాఖలపై సమీక్షలో చేర్చని అంశాలను సైతం ప్రశ్నించగల సూక్ష్మరంధ్రాన్వేషి చంద్రబాబు అన్నారు. ఇటీవల ఒక ప్రాణం కాపాడేందుకు సొంత ఖర్చుతో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి గుండె మార్పిడి చేయించిన నారా లోకేష్.. తండ్రికి తగ్గ తనయుడు, తాతకు తగ్గ మనవడు అని నిరూపించు కున్నారని హోంమంత్రి పేర్కొన్నారు. తన రాజకీయ అనుభవం 12 ఏళ్లు అని.. 43 ఏళ్ల టీడీపీ ప్రయాణంలో పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నాయకులు, కార్యకర్తలకు పాదాభివందనం చేస్తున్నానన్నారు.తెలుగుదేశం పార్టీ కష్టనష్టాల్లో అండగా నిలిచే వారున్నంత కాలం పార్టీకి తిరుగులేదని హోంమంత్రి అనిత వెల్లడించారు.చంద్రబాబు జైలుకెళ్లినపుడు రోడ్లపైకి వచ్చి తెగువ తో పోరాడిన పార్టీ శ్రేణుల రుణం తీర్చుకోలేదన్నారు. జై తెలుగు దేశం నినాదం వింటే నీతి, నిజాయితీపరుల గుండెలు ఉప్పొంగు తాయన్నారు.అవినీతిపరులు,అవినీతిమయమైన పార్టీలకు ఆ నినాదం వింటే గుండెల్లో రైళ్లు పరిగెడతాయి అన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ఆనాడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీ తెలుగు దేశం అన్నారు.రాజకీయ పార్టీలకు మానవత్వాన్ని అలవరి చిన నాయకులు.ఎన్టీఆర్,చంద్రబాబు,లోకేశ్అన్నారు.ఎన్టీఆర్ ఆశయా లకు అనుగుణంగా తండ్రి స్థానంలో నిలబడి ప్రతి తెలుగువాడికి నేనున్నాను అని భరోసా ఇస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారు అన్నారు.ఎన్నో ఒడిదుడు కులు, విమర్శ లు ఎదురైనా చిరునవ్వే సమాధానంగా పార్టీ గురిం చి, ప్రజల గురించి కార్యకర్తలు,నాయకుల గురించి ఆలోచించే ఏకైక నాయకుడు చంద్రబాబేననిహోంమంత్రి అనిత స్పష్టం చేశారు



# డబ్బు కొట్టు ఉద్యోగం పట్టు

**డబ్బు కట్టి మోసపోయిన బాధితులు మంగళగిరిలోని ఎయిమ్స్ హాస్పటల్ లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ అమరావతి కి చెందిన గూడూరు ప్రసాద్ అనే వ్యక్తి డబ్బులు తీసుకొని మోసం చేశాడంటూ బాధితులు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.**

**అదే తరహాలో నేడు జర్నలిస్టు పై సైతం వార్త వేయకండి అంటూ బెదిరింపులకు దిగిన మహిళా నాయకురాలు.**

**సంవత్సర కాలంగా కాలయాపన చేస్తూ ఉద్యోగ విషయంపై అడిగితే బెదిరింపు చర్యలు.**




**అక్షర విజేత మంగళగిరి:**నియోజకవర్గంలోని డోలాస్ నగర్ కు చెందిన స్థానికుడు రావూరి నగేష్ వృత్తిరీత్యా ఎయిమ్స్ హాస్పటల్లో టిప్పర్ లారీ డ్రైవర్ గ విధులు నిర్వహిస్తున్నాడు అదే గ్రామానికి చెందిన గూడూరు ప్రసాద్ ప్రస్తుతం అమరావతిలో నివాసముంటు రిపోర్టర్ గా చలామణి అవుతున్నాడు స్థానికంగా డోలాస్ నగర్ లో నివాసముంటున్న రావూరి నగేష్ గూడూరు ప్రసాద్ ఇరువురి కుటుంబాలకు స్నేహ సంబంధాలు కలిగి ఉన్నాయి అయితే అమరావతిలో రిపోర్టర్ గా చలామణి అవుతున్న గూడూరు ప్రసాద్ స్నేహాన్ని అవకాశంగా తీసుకొని రావూరి నగేష్ తో ఎయిమ్స్ హాస్పిటల్ లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని నమ్మించాడు. ఉద్యోగానికి లక్ష చొప్పున వసూలు చేస్తే కమిషన్ గా 5000 ఇస్తానన్నడంతో రావూరి నగేష్ 10 మంది వద్దను నుండి లక్ష రూపాయలు చొప్పున వసూలు చేసి వివిధ రూపాలలో గూడూరు ప్రసాద్ కు అందించారు సంవత్సరం అవుతున్న ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడంతో. మోసపోయామని గ్రహించిన బాధితులు రావూరి నగేష్ ను ఒత్తిడి చేయగా గూడూరు ప్రసాద్ పై మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం బాధితులు రావూరి నగేష్ మరియన్న మీడియాతో మాట్లాడుతూ ఎయిమ్స్ హాస్పటల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాను అనడంతో లక్ష రూపాయలు చొప్పున 10 మంది వద్ద నుండి మనిషికి లక్ష రూపాయలు చొప్పున వసూలు చేసి గూడూరు ప్రసాద్ కు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలు కల్పించమని ప్రసాద్ ను ఒత్తిడి చేయగా డబ్బులు సరిపోలేదు మరో మూడు లక్షలు కావాలనడంతో బంగారం తాకట్టు పెట్టి ఇచ్చానని రావూరి నగేష్ చెప్పారు. డబ్బులు తీసుకున్న నాటినుండి కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా బెదిరింపు చర్యలు దిగుతున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ అవకాశాలు వస్తాయన్న ఆశతో అప్పులు చేసి వడ్డీలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్న మాకు న్యాయం చేయాలని కోరుతూ మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో గూడూరు ప్రసాద్ పై కేసు నమోదు చేశామని చెప్పారు.

**సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని తెలిపిన పోలీసులు:**లాటరీ తగిలింది డబ్బులు ఇస్తాము ఓ.టి.పి చెప్పండి మీకు లోన్ వచ్చింది, డబ్బులు ఇవ్వండి ఉద్యోగం కల్పిస్తాము. అంటూ కల్లబొల్లి మాటలు చెప్పే వారి మాటలు నమ్మకండి ప్రజలు చెప్పుడు మాటలకు సైబర్ నేరగాళ్ల మాటల వలలో పడకండి అప్రమత్తంగా ఉండండి అవసరం ఉన్నపుడు నేరుగా మీ ఖాతా కలిగిన బ్యాంకు వారిని మాత్రమే సంప్రదించండి అని సూచించిన మంగళగిరి రూరల్ ఎస్.ఐ. చిరుమామిళ్ల,వెంకట్.

# తెలుగుదేశం పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయి: మాజీమంత్రి ప్రత్తిపాటి

**ప్రజలకోసమే ప్రభుత్వమనేలా టీడీపీ పరిపాలన : ప్రత్తిపాటి.**

**తెలుగుజాతిని ప్రపంచంలో నెంబర్-1 స్థానంలో నిలపాలన్నదే చంద్రబాబు లక్ష్యం : ప్రత్తిపాటి**

**అక్షర విజేత చిలకలూరిపేట:**రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భవించిందని శాసనసభ్యులు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకొని, పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి ప్రత్తిపాటి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తిచేసుకొని, 44వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం పార్టీ కుటుంబసభ్యులుగా అందరికీ గర్వకారణమన్నారు.

**ప్రజలకోసమే ప్రభుత్వమనేలా టీడీపీ పరిపాలన ..**

పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించాలనే సదాశయంతో టీడీపీ ఏర్పడిందని, ప్రజలవద్దకు పాలన ద్వారా ప్రజల కోసమే ప్రభుత్వమనేలా టీడీపీ పరిపాలన చేసిందన్నారు. ఆడబిడ్డలకు ఆస్తిహక్కు, రూ. 2కే కిలోబియ్యం, బలహీనవర్గాలకు రాజ్యాధికారం వంటి వినూత్న పథకాలతో తెలుగుదేశం ప్రజలమనసులు గెలిచిందని ప్రత్తిపాటి తెలిపారు. ఒకప్పుడు ప్రాంతీయపార్టీగా ఏర్పడిన టీడీపీ, జాతీయరాజకీయాలను శాసించేస్థాయికి ఎదిగిందన్నారు. ఆనాడు ఎన్టీఆర్, ఇప్పుడు చంద్రబాబు కేంద్రంలోని ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించడం స్వాగతించాల్సిన విషయమన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు బాటలోనే భవిష్యత్ లో లోకేశ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తారనే నమ్మకం, ధైర్యం కార్యకర్తలకు ఉందన్నారు.



**భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొనే చంద్రబాబు ఆలోచిస్తారు...**

రాష్ట్రాన్ని దేశంలో, తెలుగుజాతిని ప్రపంచంలో నంబర్-1 స్థానంలో నిలపాలన్న లక్ష్యంతో, భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొనే చంద్రబాబు దూరదృష్టితో ఆలోచనలు చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించినా, ఇప్పుడు ఏఐ సాంకేతికతను స్వాగతిస్తున్నా .. రాష్ట్రాభివృద్ధి ని దృష్టిలో పెట్టుకొని చేస్తున్నదేనని పుల్లారావు చెప్పారు. అమరావతి పోలవరం నిర్మాణం దిశగా భవిష్యత్ తరాలు సంతోషంగా జీవించేలా చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఎన్ని సంక్షోభాలు, సవాళ్లు ఎదురైనా తెలుగుదేశం వాటిని తట్టుకొని నిలిచిందని, గత ఎన్నికల్లో 93శాతం స్ట్రైక్ రేట్



తో విజయం సాధించిందని పుల్లారావు చెప్పారు. గత ప్రభుత్వ అరాచకాలు, దుర్మార్గాలను ఎదిరించి పోరాడిన నాయకులు, కార్యకర్తలు, లోకేశ్ యువగళం పాదయాత్ర తెలుగుదేశానికి అఖండ విజయం చేకూర్చాయని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. అనంతరం పట్టణంలోని ఎన్.ఆర్.టీ సెంటర్లో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన నాయకులు, కార్యకర్తల్ని ఉద్దేశించి ప్రసంగించారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసమే చంద్రబాబు సత్సంకల్పంతో ఉగాదినాడు పీ-4 కార్యక్రమం ప్రారంభిస్తున్నారన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు అమలుచేసిన పథకాలు, సంస్కరణలు దేశానికి దిక్సూచిగా నిలిచాయని పుల్లారావు చెప్పారు. అందరికీ విద్య, ఉపాధి, ఆరోగ్యం, ఇళ్లు, రాష్ట్రానికి తాగునీరు, సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆనాడు, ఈనాడు, ఏనాడూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ పేదలపక్షానే ఉంటుందని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ హోదాలలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది కుటుంబంతో తెలుగుదేశంపార్టీ...తోట సీతారామలక్ష్మి...



**అక్షరవిజేత,భీమవరం:** తెలుగుదేశంపార్టీ 43వ ఆవి ర్భావ దినోత్సవం పురస్క రించుకొని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి టీడీపీ జెండాను ఆవిష్కరించారు. భీమవరం టిడిపి కార్యాలయం మరియు వివిధ వార్డులలో గ్రామాలలో కార్యక్రమాలలో నియోజవర్గ టిడిపి నాయకులు పాల్గొని స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించిన అనంతరం ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ 43 ఏళ్లుగా తెలుగుప్రజల గుండెల్లో పెట్టుకున్న తెలుగుదేశంపార్టీలో కోటి మందికి పైగా సభ్యులు గల అతిపెద్ద కుటుంబమని ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం అన్న ఎన్టీఆర్



స్థాపించిన తెలుగుదేశంపార్టీ బడుగు బలహీన వర్గాల బావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచిందన్నారు. అంగన్వాడి డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ వెనుకబడిన ప్రజలందరికీ రాజ్యాధికారాన్ని టిడిపి అందించింది అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగువారిని అభివృద్ధి వైపు నడిపించిన ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ అని స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధనకు పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో ముందుగా భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యారాజు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంపై టిడిపి జెండా ఎగురవేసిన అనంతరం నర్సయ్యఅగ్రహారంలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలో టిడిపి సీనియర్ నాయకులు అడ్డాల రంగారావు గునుపుటి తిరుపాల్ విన్నకోట వినాయక్ లను సత్కరించారు. అనంతరం టిడిపి ప్రధాన కార్యదర్శి గూడూరు సుబ్బారావు ఆధ్వర్యంలో బొక్క వారి పాలెంలోనూ, బీవీ రాజు పార్కు వద్ద టీడీపీ సీనియర్ నాయకుడు మద్దుల రాము ఆధ్వర్యంలోనూ, టిడిపి సీనియర్ నాయకుడు లంకి చిన్ని ఆధ్వర్యంలో చాపల్ బజార్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహంవద్ద ,ఉండి రోడ్డు అనకోడేరు కాలువ మరియు రజకులపేటలో రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పులూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వివిధ వార్డులలో ఆవిర్భావ దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈకార్యక్రమంలోటిడిపి నాయకులు ఇందుకూరి రామలింగరాజు గంట త్రిమూర్తులు మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమ బేగం ఎండి షబీనా గంధం రాధ గూడూరి సుబ్బారావు పామర్తి వెంకటరామయ్య ఎద్దు ఏసుపాదం బొక్క చంద్రమోహన్ నేదునూరి గంగాధర్ తిలక్ చల్లబోయిన సుబ్బారావు పాలా శ్రీరామదాసు చల్లబోయిన గోవింద్ మాంతిగణపతి పడమట నరసింహమూర్తి ఐవిఎస్ యాదవ్ కోరిపల్లి శ్రీనివాస్ చౌదరి చోడిశెట్టి నారాయణస్వామి కొల్లిపాకల దుర్గాప్రసాద్ మరపట్ల శ్యాంబాబు విజ్జురోతు రాఘవులు నల్లం గంగాధర్ వార్డు కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్నేహాన్ని చాటుకున్న చిలకలగెడ్డ యువత ..

**మరణించిన స్నేహితుడుకు ఘనంగా జన్మదిన వేడుకలు..**

**మెగా అన్నసంతర్పణ కార్యక్రమం..**

**అక్షర విజేత అనంతగిరి:** చిలకలగెడ్డ పంచాయితీలో యూత్ కమిటీ కుర్రాలు గిరిజన ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా మానవత్వం చాటుకున్నారు. తన ప్రాణ స్నేహితుడు అయిన నెలివాడ శంకర్ అనే కుర్రాడు గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురై మరణించరు. ఇంకా మా హృదయాల్లో బ్రతికే ఉన్నాడు అంటూ శ్రద్ధాంజలి రోజున తనకు ఇష్టమైన వాలీబాల్ ఆటను గుర్తుతెచ్చుకొని చిలకలగడ్డ గ్రామంలో వారి స్నేహితులు అలాగే యూత్ కమిటీ ఈ రోజు మెగా వాలీబాల్ టోర్నీ నిర్వహించారు. ఎన్నటికి మా నుండే దూరం కాలేవు నేస్తమా అంటూ నీకు ఇష్టమైన ఆటను ప్రతి ఏటా నిర్వహిస్తూ నిన్ను గుర్తు చేసుకుంటాము అంటు వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. అలాగే క్రీడాకారులకు బహుమతులు అందజేస్తూ తన స్నేహితుడు శ్రద్ధాంజలి గుర్తుగా అన్నసంతర్పణ నిర్వహించారు. యూత్ కమిటీ మరియు వారి స్నేహితులు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడంతో గ్రామంలో ఉన్నటువంటి గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో చేపల అశోక్ కుమార్, మరిపల్లి జానకిరామ్,కొర్లపు శంకర్రావు,కాకర అశోక్ కుమార్, గుమ్మడి మహేంద్ర కొర్రా ప్రభాకర్,బురగబోయినచంటి గెమ్మెల సతీష్,గ్రామ పెద్దలు,యూత్ కమిటీ మరియు పాల్గొన్నారు.



# వరిగడ్డి ట్రాక్టర్ ఢీ.. మహాత్మా గాంధీ విగ్రహం రోడ్డు పైకి...



**అక్షర విజేత చిలకలూరిపేట:**చిలకలూరిపేట పట్టణంలో గడియార స్తంభం సెంటర్ వద్ద రోడ్డు మధ్యలో మహాత్మా గాంధీ విగ్రహంని వరిగడ్డి ట్రాక్టర్ తగలటం వలన మహాత్మాగాంధీ విగ్రహం కింద పడిపోయినది అని అక్కడ ఉన్న స్థానికులు చెప్తున్నారు. రోడ్డుపై పడిన విగ్రహాన్ని తిరిగి మరల దిమ్మె వద్ద చేర్చారు. స్థానికులు ఆ వాహనం వెంటపడి ఆపడానికి ప్రయత్నం చేసిన అతను ఆగలేదు. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకొని రహదారిపై విగ్రహాలను రక్షణ కల్పిం చాలని,పడిపోయిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని యధాస్థితిలో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు

# విశ్వావసు నామ ఉగాది ప్రజల జీవితాల్లో కొత్త వెలుగు నింపాలి: మాజీమంత్రి ప్రత్తిపాటి



**అక్షర విజేత చిలకలూరిపేట:**“విశ్వావసు నామ ఉగాది ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నాను. ముఖ్యంగా రైతుల కుటుంబాలు పాడిపంటలతో కళకళలాడాలని, కొత్త తెలుగు సంవత్సరాది వారి లోగిళ్లలో సంతోషం నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. షడ్రుచుల ఉగాది పచ్చడి రుచితో రోజును ఆరంభించి, నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం పండుగను సంతోషంగా జరుపుకోవాలి. ఉగాది నాడు ప్రభుత్వం ప్రారంభిస్తున్న పీ-4 విధానం పేదల జీవితాల్లో నూతన అధ్యాయానికి నాంది పలకనుంది. సంపన్నులు పీ-4లో భాగస్వాములై ఉగాదిని సరికొత్తగా ప్రారంభించాలని కోరుతున్నా. మానవతా ధృక్పథంతో పేదలకు అండగా నిలిచి, రాష్ట్రపురోగమనంలో తమవంతు సహాయసహకారాలు అందించి పీ-4 లక్ష్యానికి సార్థకత చేకూర్చాలి. చిలకలూరిపేట ప్రజలకు ,కూటమిపార్టీల నాయకులు, కార్యకర్తలందరికీ హృదయపూర్వక విశ్వావసు నామ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.” అని ప్రత్తిపాటి పుల్లారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# తెదేపాతోనేస్వర్ణయుగం మంతెన రామరాజు...



**అక్షరవిజేత,భీమవరం:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవి ర్భావ దినోత్సవాన్ని పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఏపీఐ ఐసీ చైర్మన్ మంతెన రామ రాజు టిడిపి జెండాను ఆవిష్కరించిన అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీని పెట్టిన తొమ్మిది నెలలోనే అధికారం దక్కించుకొని ఢిల్లీ పాలకులనుండి విముక్తి పేదల సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి తెలుగువారి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారని తెలుగుదేశంపార్టీతోనే స్వర్ణయుగం సాధ్యమవుతుందని ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా తెలుగుదేశంపార్టీలో అంకితభావంతో పనిచేస్తున్న 50 మంది నాయకులను సత్కారించారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ మెరగాని నారాయణమ్మ పశ్చిమగోదావరి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జత్తిగా శ్రీనివాస్ టిడిపి నాయకులు ఉప్పులూరి చంద్రశేఖర్ డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి పాతూరి రామప్రసాద్ చౌదరి చుక్కా సాయిబాబు నిలాతి రమేష్ సాల మల్లేశ్వరరావు వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గ భవాని చంద్రశేఖర్ మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా కోళ్ల నాగబాబు రాయపల్లి వెంకట్ సందీప్ సరస్వతిరావు గంటా త్రిమూర్తులు మద్దుల రాము ఎలమంచిలి శ్రీనివాస్ చెరుకుపల్లి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# అమ్మవారి జాతరలతోనే గ్రామశాంతి...

**శ్రీమహంకాళి మహాలక్ష్మి అమ్మవార్ల జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు...**



**అక్షరవిజేత,భీమవరం :** భీమవరం మండలం బేత పూడి గ్రామంలోని శ్రీమహంకాళి మహాలక్ష్మి అమ్మవార్ల జాతర మహోత్సవాల వేడుకలలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ సభ్యులు స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే అంజిబాబును సత్కరించారు. అమ్మవారి జాతరలతోనే గ్రామశాంతి అని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, బండి రమేష్ కుమార్, కత్తుల నిలేంద్ర, ఆలయ ట్రస్టీ కొట్టి శివకుమార్, కొట్టి దొరబాబు, గ్రామస్తులు పసుపులేటి సూరిబాబు, కొత్తపల్లి కృషితేజ, కొత్తపల్లి నాయుడు, తిరుమల కృష్ణ, చిడే బాబ్జీ, గుడివాడ నారాయణరావు, విజ్జురోతి రాఘవులు, దొంగ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలోనే పడేస్తున్న కోళ్లు వ్యర్థాలు పట్టించుకోని అధికారులు



**అక్షరవిజేత,.చింతలపూడి:-** చింతలపూడి మండలం రాఘవ పురం శివారు జగన్నా కాలనీ వద్ద పరిస్థితి. చనిపోయిన కోళ్లు రోడ్డు వెంబడి వేస్తున్న పరిస్థితి .దుర్వాసన తో ప్రజలు మరియు, రోడ్డు వెంబడి ప్రజలకు ఇబ్బంది, చనిపోయిన కుక్కలు, కోళ్లు వేయటంతో రాత్రి పూట దోమలు ఎక్కువ అవుతున్నాయని, చనిపోయిన కోళ్లను, కుక్కలు తీసుకువచ్చి, ఇళ్ల ముందు వేస్తున్నాయని, చాలా ఇబ్బందులు పడుతున్నామని, జగనన్న కాలనీవాసులు ఆవేదన, ఉన్నతాధికారులు దృష్టిపెట్టి వెంటనే రోడ్డు వెంబడి ఉన్న, చనిపోయిన కోళ్లు కోళ్ల వ్యర్థాలు, కుక్కల వ్యర్థాలు, వెంటనే తొలగించాలని, ఉన్నతాధికారులను కోరుకుంటున్న గ్రామ ప్రజలు.



## తెలుగు వారి తొలి పండుగ ఉగాది...

**ఎబివిపి ఉగాది వేడుకలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...**





అక్షరవిజేత,భీమవరం :తెలుగు వారి తొలి పండుగ ఉగాది అని, తెలుగు భాషా గొప్పతనాన్ని తెలుసుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎస్ఆర్ కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎబివిపి (అఖిల భారత విద్యార్థి పరిషత్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది సంబరాలను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. తెలుగు వారి భాషా యాసా ప్రసా ప్రపంచంలో ఎక్కడ ఉండదని, తెలుగు వారి గొప్పతనం అదేనని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుకోవాలని, నూతన పండుగతో ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నిండి ఉండాలని అన్నారు.సంప్రదాయబద్ధంగా తొలి పండుగను ఎంతో వైభవంగా చేసుకుందామని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సతీమణి వేంకటేశ్వరీ దేవి మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేస్తూ ఉగాది సంబరాలను నిర్వహించడం అభినందనీయమని, ఉగాది నుంచే తెకుగుబ్ వారి పండుగలు ప్రారంభమవుతాయని అన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, వినోద్ వర్మ, వబిలిశెట్టి రామకృష్ణ, ఎస్ఆర్ కేఆర్ కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ జగపతిరాజు, మురళీ కృష్ణంరాజు,జ్వాల శ్రీనివాస్,సదాశివ, ఎబివిపివిభాగ్ కన్వీనర్ డిన్ను,సెక్రటరీప్రశాంత్, జాయింట్ సెక్రటరీ జగదీశ్సభ్యులు పాల్గొన్నారు.

## కాలువల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవ్...



అక్షరవిజేత,భీమవరం :జనవనరులను కాపాడాలని, భావితరాలకు తాగునీరు ఇవ్వాలని, కాలువల్లో చెత్త వేయకూడదని, కాలువలను ప్రక్షాళన చేయాలని ఇరిగేషన్ ఏఈవెంకటేశ్వర రావు అన్నారు. భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం, కాలువలో చెత్త వేయరాదంటూ రాజులపేటలో ర్యాలీ నిర్వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలు ప్లాస్టిక్ సీసాలు ఇత్యాది వస్తువులు కాలువలలో పడి వేయడం వల్ల చాలా అనర్థామని, కాలువలు ప్రక్షాళన చేయడంలో అందరూ బాధ్యులు కావాలని, కాలువలో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్లాస్టిక్ నిషేధ కమిటీ సభ్యులు కంతేటి వెంకట రాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పూర్వం కాలువలు చెరువులు వ్యవసాయానికి తాగు నీటిని ఇతర నీటి అవసరాలకు ఉపయోగకరంగా ఉండేదని, అప్పటి కాలంలో ఈ రోగాలు లేవని అన్నారు. నేడు నీటి కాలుష్యాల వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని, ప్లాస్టిక్ వాడితే జరిమానాలు తప్పవని అన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మ గౌరవ నినాదంతో పుట్టింది తెలుగుదేశం పార్టీ...



అక్షరవిజేత,భీమవరం : తెలుగు దేశం పార్టీ 43 వసం తాల అవిర్భావ దినోత్సవాన్ని భీమవరం శ్రీనివాస్ థియేటర్ వద్ద శనివారం నిర్వహించారు. టిడిపి బిసి సాధికారిత కమిటీ డైరెక్టర్ గంటా త్రిమూర్తులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆత్మ గౌరవ నినాదంతో టిడిపి పుట్టి, తెలుగు ప్రజల జీవితాల్లో వెలు గులు నింపిందన్నారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ది భీమవరం అయిరన్ & మిషనరీ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక....

**అధ్యక్షులుగా తటవర్తి బదిరీ నారాయణ ఎన్నిక....**



అక్షరవిజేత,భీమవరం : భీమవరం ఛాంబర్ ఆఫ్ కామ ర్స్ భవనంలో ది భీమవరం అయిరన్ మిషనరీ మర్చంట్ అసోసియేషన్ 2025-27 కుగా ను నూతన కార్యవరాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తటవర్తి బదిరీ నారాయణ, గౌరవాధ్యక్షులుగా కనుమూరి సత్యనారాయణ రాజు, ఉపా ధ్యక్షులు కంచర్ల భాస్కరరావు గుప్తా, మానేపల్లి వెంకన్న బాబు, కార్యదర్శి నీలి స్వామి, సహాయ కార్యదర్శి కంచర్ల కళ్యాణ్, తటవర్తి శ్రీనివాసు, కోశాధికారి గాదె వెంకట సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఇచ్చిన బాధ్యతలను సక్ర మంగా నిర్వర్తిస్తామని అన్నారు.

## 30న విశ్వావసు నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం....



అక్షరవిజేత,భీమవరం:ఈనెల 30వ తేదీన భీమవరం శ్రీమహిషాసుర మర్దిని భీమే శ్వర స్వామి దేవస్థానంలో శ్రీరామరాజ భూషణ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో శ్రీవిశ్వా వసు నామ సంవత్సర ఉగాది కవిసమ్మేళనంనిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు నడింపల్లి వెంకట్రామరాజు,రాయప్రోలు భగవాన్, భట్టి ప్రోలు శ్రీనివాసరావు,డా " కప్రేడ్డి సత్యనారాయణ తెలిపారు. సాయంత్రం 6.30 గంటలకు కవిపరబృతములు బ్రహ్మశ్రీ కందుకూరి రామకృష్ణ సూర్యనారాయణ,ఆచార్య,డా.అద్దంకి శ్రీ నివాస్ డా ఎస్ టివి రాజగోపాలాచార్యులు బ్రహ్మశ్రీ చిలకమర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి, ఇందుకూరి వెంకట లక్ష్మీపతి రాజు, డా జి రామకృష్ణంరాజు, సరికొండ నరసింహరాజు, పెరవలిమహాలక్ష్మీ,భ్రమరాంబ, అల్లూరి రవివర్మ (సబ్ ట్రెజరీ ఆఫీసర్) లచే కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికిడాముదునూరి గోపాల కృష్ణంరాజు, సభాధ్య క్షులుగా,డా సిరియాల గౌతమ్, ముఖ్య అతిథిగా,డా కోసూరి రామలక్ష్మి, డా యిర్రింకి లక్ష్మి, డా ప్రియాంక వర్మ,డాప్రియాంక చుండూరి తదితరులు దీపారాధనకు,హాజరు అవుతున్నా రని, మంతెన రామ్ కుమార్ రాజు, రాయప్రోలు శ్రీనివాస మూర్తి,బొండారాంబాబు,పేరిచర్ల లక్ష్మణ వర్మ, కొండేటి శివ కుమార్ తెలిపారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ నందు మెగా జాబ్ మేళా కు హాజరైన ప్రభుత్వ విప్ దివ్య....





అక్షర విజేత కోటనందూరు:కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యనమల దివ్య సారథ్యంలో వికాస వారి సహకారంతో ఈరోజు(శనివారం )తుని లో ప్రభుత్వ బాలికల కళాశాల నందు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది ఈ జాబ్ మేళాకు సుమారు 600 మంది అభ్యర్థులు హాజరు కాగా వీరిలో 498 మంది అభ్యర్థులు ఎంపిక అయినట్లు వికాసా ప్రాజెక్ట్ డైరెక్టర్ కే లచ్చా రావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ తుని నియోజకవర్గ నిరుద్యోగులు అందరినీ ఉద్యోగస్తులుగా చేయడమే లక్ష్యముగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని ఈరోజు (శనివారం )జరిగిన కార్యక్రమంలో ఇంతమంది వచ్చి వారి యొక్క ప్రతిభను చూపించి 498 మంది ఎంపిక కావడం అనేది మంచి శుభ పరిణామం తునికి చెందిన యువకుడు 10 లక్షల రూపాయల ప్యాకేజీ తో డిలేట్ క్రాప్ ఇన్నోవేషన్ కంపెనీ నందు ఉద్యోగం పొందటం చాలా సంతోషాన్ని అందించిందని ఇటువం టి కార్యక్రమాలు చేస్తూ నిరుద్యోగ యువతకు ఎప్పుడు కూడా అండగా ఉంటానని కార్యక్రమాలు చేపట్టి అందరి అభ్యున్నతికి కృషి చేస్తానని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజా అశోక్ బాబు చింతమనేడి అబ్బాయి, మోతుకూరు వెంకటేష్, సుర్ల లోవరాజు,తుని ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ చిన్నారావు గంట్ల తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య....



**82 మంది విద్యార్థులకు రూ 7 లక్షల స్కాలర్ షిప్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు...**



అక్షరవిజేత,భీమవరం :ఈ ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య అని, విద్య ద్వారానే పేదరిక నిర్మూలన, అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం త్యాగరాజ భవనంలో శనివారం మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 82 మంది విద్యార్థులకు రూ 7 లక్షల స్కాలర్ షిప్ చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ఈ ఏడాది భారతదేశ వ్యాప్తంగా 21,000 మంది బాలికల విద్యకు మద్దతుగా రూ 16 కోట్లను కేటాయించడం, ఆంధ్రలోని 142 కళాశాలల్లో చదువుతున్న 1,928 మంది బాలికల విద్యకు మద్దతుగా రూ 1.67 కోట్లు కేటాయించడం గొప్ప విశేషమని అన్నారు. మలబార్ గ్రూపు లాభాలలో 5 శాతం విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, పేదరిక నిర్మూలన వంటి సామాజిక సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం అభినందనీయమని అన్నారు. భీమవరంస్టోర్ హెడ్ ఇంతియాజ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు భారతదేశ వ్యాప్తంగా 95,000 మందికి పైబడి బాలికలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఈ కార్యక్రమంలో రూ 60 కోట్ల వెచ్చించామని, ఆంధ్ర రాష్ట్రంలో 13,700 మంది విద్యార్థినులకు ఆర్థిక సహాయం అందించడానికి రూ 6.29 కోట్లు వెచ్చించామన్నారు. బాలికల విద్యపై దృష్టి సారించడం ద్వారా కేవలం వ్యక్తులను మాత్రమే కాకుండా మొత్తం సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించమే లక్ష్యంగా పని చేస్తున్నామని, భావితరాలకు సామాజిక ఆర్థిక పురోగతికి సాధనాలు ఉండేలా కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం 82 మంది విద్యార్థులకు రూ 7 లక్షల స్కాలర్ షిప్ చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ళ నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, పత్తి హరివర్ధన్, కృష్ణ, నరసింహం, దాయన చంద్రాజీ, వబిలిశెట్టి వెంకటేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉగాది ప్రతి ఇంట ఆనందకరం శుభకరం...





అక్షరవిజేత,భీమవరం:తెలుగు భాష గొప్పదనం తీయ దనం ఉగాది సంబరాలుతెలుగు ప్రజల హృదయాలలో ఎంతో ఆనందాన్ని నింపుతాయని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది జ్వాలా శ్రీనివాస్ అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలో భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడు తూ అన్ని రంగాల్లో అభివృద్ధికి విద్య మూలమని విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు ఘనంగా జరగటం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా పురాణ ఇతిహాసాల నుండి చక్కని కవితలను కూడా ఆయన వివరించటం విద్యార్థులను ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఉగాది సంబరాలు ప్రతి ఇంటా సంతోషాలు, ఆనందాలు నింపుతాయి అంటూ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ సతీమణి వెంకటేశ్వరి దేవి మాట్లాడుతూ తెలుగువారి తొలి పండగ ఉగాది రోజున షడ్రుషల మేళవింపుతో చక్కగా తయారైన ఉగాది పచ్చడి తింటూప్రతి ఒక్కరి వెంట సుఖ సంతోషాలతో గడపాలని ఆమె కోరారు ఇదే సందర్భంలో దేశ ప్రగతి కూడా కృషిచేయాలని కోరారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కే వినోద్ వర్మ, జనసేన నాయకులు చలమలచెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ సాంకేతికంగా ఎంత ముందుకు వెళ్లిన మన సంస్కృతి సంప్రదాయాల మూలాలను మర్చిపోరాదని గుర్తు చేశారు. ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఆర్ కె ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ విద్యార్థులు పండుగలు ఎంత ఆనందంగా జరుపుకుంటారు అన్ని రంగాలలో అదే స్ఫూర్తితో విజయాలు అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణ మారాజు,సుదర్శన్, ఏబీవీపీ నాయకులు షణ్ముఖ సూర్య ప్రశాంత్, కే దిన్ను చంద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉగాది పురస్కరించుకొని ఉగాది పచ్చడి విద్యార్థిని విద్యార్థులకు అందరికి అందించారు. చక్కని సాంప్రదాయ దుస్తులతో వచ్చి తెలుగుదనం ఉట్టిపడే విధంగా ప్రదర్శన ఇచ్చిన విద్యార్థిని విద్యార్థులకు భూపతి రాజు వెంకటేశ్వరి దేవి చేతుల మీదగా బహుమతులు అందించారు.ఈ సందర్భంగా గాదిరాజు నాగరాజు ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల పేరిట విడుదల చేసిన తెలుగు క్యాలెండర్ ను కలెక్టర్ నాగరాణికి, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ సతీమణి వెంకటేశ్వరి దేవికి అందించారు. అనంతరం అతిథులకు మెమొంటో ఇచ్చి సత్కరించారు.

## సమన్వయం, పర్యవేక్షణ ఉండి చిత్తశుద్ధితో పనిచేస్తే ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుంది....

**సమీక్ష సమావేశాలకు పూర్తి తాజా సమాచారంతో అధికారులు హాజరు కావాలి...**
**కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ...**



అక్షరవిజేత,భీమవరం: శుక్రవారం స్థానిక విష్ణు ఇంజనీ రింగ్ కళాశాల ఆవరణ ఆడిటో రియంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అధ్యక్షతన జిల్లా అభి వృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ సమన్వయం, పర్యవేక్షణతో అధికారులు అంకితభావంతో పనిచేస్తే ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో పేదలకు చేరుతాయన్నారు. ముందుగా శాఖల వారీగా సమావేశానికి హాజరైన జిల్లా అధికారుల వివరాలు తెలుసుకున్నారు. కొంతమంది జిల్లా అధికారులు హాజరు కాకపోవడం మరియు కొంతమంది జిల్లా అధికారుల తరపున వారి ప్రతినిధులను పంపడం పట్ల కొంత అసహనాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్షించే సమావేశాలకు జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, కుదరకపోతే ముందస్తుగా జిల్లా కలెక్టర్ వారు అనుమతి తీసుకోవాలన్నారు. 35 శాఖల ద్వారా వివిధ రకాల 92 కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో అమలు జరుగుతు న్నాయన్నారు. ఆయా పథకాల ప్రగతిని సమీక్షించాలంటే జిల్లా స్థాయి అధికారులు ఉంటేనే బాధ్యతాయుతమైన సమీక్ష ను నిర్వహించుకోగలుగుతామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో కలిసి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అధికారులు వారి వ్యక్తిగతంగా ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకోకుండా ప్రోటోకాల్ ప్రకారం నిబంధన మేరకు పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాల ప్రగతి గురించి స్థానిక ప్రజాప్రతినిధులకు వివరించాలన్నారు. జిల్లాలో పథకాల అమల్లో భాగంగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సమాచారాన్ని కూడా శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యుల కార్యాలయాలకు విధిగా తెలియజేయాలన్నారు. దిశ కమిటీ సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించుకోవాల్సి ఉంటుందని, దీనిలో భాగంగా రెండో విడతగా ఏప్రిల్ నెలాఖరులోగా దిశ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఆ సమావేశానికి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. దిశా కమిటీ సమావేశం రోజువారీ జరిగే సమావేశం కాదని ఈ సమావేశంలో శాఖల వారీగా ప్రభుత్వ పథకాల ప్రగతిని సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ఏమైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావచ్చు అని ఎప్పుడూ అందుబాటులో ఉంటాను.జిల్లా కలెక్టర్ చదలవాడి నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతిపై శాఖల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతి రాజ్ శాఖలకు సంబంధించి చేపట్టిన పనులు ప్రగతి, ఖర్చు వివరాలను అధికారుల ద్వారా వివరణ కోరారు. ప్రభుత్వ పథకాల అమలను మరింత వేగవంతం చేసి మంచి ప్రగతిని సాధించేందుకు అధికార కృషి చేయాలి అన్నారు. జిల్లా లో అమలవుతున్న పథకాల ప్రగతి తీరును ప్రజాప్రతినిధుల దృష్టికి ఆయా శాఖల అధికారుల ద్వారా తీసుకెళ్లడం జరుగుతుంది అన్నారు.వచ్చే సమావేశానికి అధికారులందరూ పూర్తి సమాచా రంతో హాజరయ్యేందుకు తగు చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రికి తెలిపారు. కేంద్ర మంత్రివర్యులు జిల్లా అభివృద్ధికి ఎంతో సహాయం చేస్తున్నారని, ఎన్ ఎం సి ఫండ్స్ నుండి 18.65 కోట్లను అందజేయడం జరిగిందన్నారు. మన జిల్లా పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రిగా ఉండటం మనకెంతో గొప్ప విషయం అని, వారి ద్వారా జిల్లా అభివృద్ధికి ఎంతో తోడ్పాటు లభిస్తుందని, ఇందుకు అనుగుణంగా అధికారులు కూడా కష్టించి పని చేయాలి అన్నారు. భవిష్యత్తులో మరిన్ని నిధులను జిల్లాకు మంజూరు చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న వివిధ పథకాలను అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను మరింత అభివృద్ధి పథంలోని తీసుకువెళ్లాలన్నారు. అట్టడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కొత్తగా పి4 పథకాన్ని ఉగాది నుండి ప్రారంభించుకుంటున్నామని, ఈ పథకం ద్వారా పేద వర్గాల ప్రయోజనం కోసం పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములేనని ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలను సాధిం చాలన్నారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, సిపిఓ కె.శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిఈఓ ఇ.నారాయణ,డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, డ్వామా పిడి కె సి హెచ్ అప్పారావు, గ్రామ, వార్డు సచివాల అధికారి పై దోసిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పాత్రికేయులను దూషించి, దాడి చేసిన వారిపై సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవాలి....

**పాత్రికేయులను దూషించి, దాడి చేసిన వారిపై సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవాలి....**
**జిల్లా రెవెన్యూ అధికారి కి వినతి పత్రం అందజేసిన పాత్రికేయులు...**

**అక్షరవిజేత,భీమవరం:** ఇటీవల విజయవాడ నగరం లోని ప్రభుత్వ కొత్త ఆసుపత్రి లో విధి నిర్వహణలో ఉన్న పాత్రికేయునిపై ఆస్పత్రి సిబ్బం ది దాడి చేయడాన్ని ఖండిస్తూ, మరెన్నడు దాడుల పునరా వృతం కాకుండా చూడాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరేట్లో పత్రికా విలేకరులు డిఆర్ఓ కి శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న పాత్రికేయులు మాట్లాడుతూ సమాజాభివృద్ధి కాంక్షిస్తూ, ఎటువంటి జీతభత్యాలు లేకుండానే వార్తలు సేకరించే పనిగా పాత్రికేయులు కొనసాగుతు



న్నారన్నారు.సమాజ అభివృద్ధిలో అంతర్భాగమైన పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అందరూ ఖండించాలన్నారు. సుప్రీం కోర్టు సూచన మేరకు పాత్రికేయులపై దాడులు చేసిన, దూషిం చినటువంటి వారిని కఠినంగా శిక్షించి, పాత్రికేయులకు రక్షణ కవచంగా నిలవాలన్నారు. విజయవాడ నగరంలోని ప్రభుత్వ కొత్త ఆసుపత్రిలో విధినిర్వహణలో ఉన్న పాత్రికేయునిపై దాడి జరగడాన్ని ఖండించారు. ఇలాంటి దాడులు జరగకుండా అన్ని వర్గాల ప్రజలు, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాత్రికేయులకు రక్షణ కవచంగా నిలవాలని కోరారు. ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడే పాత్రికేయులు సమాజాభివృద్ధిలో అగ్ర భాగాన నిలిచి ఉన్న. పాత్రికేయులపై దాడుల వంటి సంఘటనలు ఎదురైతే మీ పరిధిలో కఠినంగా వ్యవహరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం విజయ్ కుమార్, ఎం ప్రభాకర్, ఎ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తుంది టిడిపి సీనియర్ నాయకుడు గంట్రోతు శ్రీనివాస్

**గోపాలపురం అక్షర విజేత:** తెలుగు వారి యొక్క ఆత్మ గౌరవాన్ని పేరు ప్రతిష్టలను దేశ నలుమూలల ఇనుమడింప చేసింది తెలుగుదేశం పార్టీయే అని భీమోలు గ్రామ మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు గంట్రోతు శ్రీనివాస్ రావు అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు మండలంలోని బీమోలు గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు దాకారపు అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంట్రోతు శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి ని దృష్టిలో ఉంచుకొని ఆనాడు అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. తెలుగువారికి రాజకీయ పరిజ్ఞానాన్ని అందించడంతోపాటు వారి యొక్క పేరు ప్రతిష్టలను దేశ నలుమూలల చాటారని కొనియాడారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తి ఆనాడు స్థాపించిన టిడిపి ఈనాటి వరకు దేదీప్యమానముగా వెలుగుతూ రోజు రోజుకు మరింత అభివృద్ధి చెందడం ఆనందదాయకమన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ నాటిన బీజం నేడు వృక్షమై దశదిశల వ్యాపించడం గర్వించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఆయన తీసుకున్న నిర్ణయాలను నీటి ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు అమలు చేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశను శ్రమిస్తున్నారని అన్నారు. టిడిపి తోనే అభివృద్ధి సాధ్యపడుతుంది అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని అన్నారు. అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ గ్రామ పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారని అన్నారు. జరిగిన ఎన్నికల్లో సైతం తమ పార్టీ కి అధిక శాతం ఓట్లు రావడం ఆనందదాయకం అన్నారు. దీనికి ప్రధాన కారణం టిడిపి ఆధ్వర్యంలో చేస్తున్న సంక్షేమ పథకాలే అని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గ్రామానికి చెందిన నూక సత్యనారాయణ, పదివేల నరేష్, శ్రీనివాస్ రావు



అప్పారావు సమక్షంలో పసుపు కండువా కప్పుకుని టిడిపి తీర్థం తీసుకున్నారు. అనంతరం పార్టీ జెండాను ఎగరవేసి కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద చెరువు నీటి సంఘం అధ్యక్షులు వింటి నాగేంద్రప్రసాద్, తెలుగు యువత మాజీ అధ్యక్షుడు బెజవాడ మోహన్రావు, టిడిపి గ్రామ కమిటీ కార్యదర్శి సునాయిల దుర్గారావు, యువ నాయకులు ముప్పిడి పండు, పెనుమాక మోషే, కండెల్లి వెంకట్రావు, నారాయణ అన్నెపు సూర్యనారాయణ, సిరికొండ సాయిబాబా, గంట్రోతు పెదరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుల ఇళ్లలో 10 దేశాల్ని మింగేసేంత బంగారం నిల్వలు

**చైనా :** భారతదేశంలో ప్రతి కుటుంబం బంగారం కొనుగోళ్లకు ఎంతో ప్రాధాన్యతనిస్తుంది. ఎవరి ఒంటిపై ఎంత బంగారం ఉంది? ఇంట్లో ఎంత పెద్దగా నిల్వలు ఉన్నాయి? అనేది హోదాను, పొదుపును, ముందస్తు జాగ్రత్తను సూచిస్తుంది. ఎన్‌ఫోర్స్ మెంట్ (ఈడీ) అధికారులు గోడలు బద్దలు కొట్టి, బాత్రూములు, బెడ్ రూమ్ లు వెతికినప్పుడు గుట్టలుగా నగలు, ఆభరణాలు బయటపడిన సందర్భాలు అనేకం. బంగారం అంటే భారతీయులకు అంత పిచ్చి.తాజాగా అందించిన సర్వే వివరాల ప్రకారం.. భారతదేశంలోని గృహ బంగారం నిల్వలు 25,000 టన్నులకు చేరుకున్నాయని, ఇది ప్రపంచంలోని టాప్ 10 కేంద్ర బ్యాంకుల మొత్తం నిల్వలను అధిగమించిందని అంచనా. సంపదలో భాగంగా బంగారంపై భారతీయుల జాగ్రత్త దీనికి కారణం. దేశంలో మునీశ్వరుల కాలం నుంచి, రాజులు చక్రవర్తుల కాలం నుంచి శతాబ్దాలకుగా పాతుకుపోయిన కల్చర్ ఇది. ఆర్థికంగాను బంగారంపై భారతీయులు ఎక్కువగా ఆధారపడతారు. బంగారం తక్షణ ధన అవసరాలు తీర్చే కామధేనువు.యునైటెడ్ స్టేట్స్, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, చైనా, స్విట్జర్లాండ్, ఇండియా, జపాన్, టర్కీ



(వీటి కేంద్ర బ్యాంకుల్లోని నిల్వలు) దేశాలన్నిటి బంగారం నిల్వల్ని కలిపి చూసినా.. భారతీయ గృహాల్లో ఈ నిల్వలు అధికమని హెచ్.ఎస్.బి.సి సర్వే నివేదించింది. ఈ దేశాల్లో భారతీయ గృహస్తుల బంగారం నిల్వల కంటే తక్కువ బంగారాన్ని కలిగి ఉన్నాయి. దీనిని బట్టి మన భారతీయులకు పొదుపు ఎంత గొప్పగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశంలోని పొదుపు, పెట్టుబడి వ్యూహాలలో బంగారం ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉందో దీనిని బట్టి అంచనా వేయొచ్చు.ఆర్థిక అనిశ్చితి, కరెన్సీ హెచ్చుతగ్గుల క్లిష్ట సమయాల్లోను బంగారం కుటుంబాన్ని ఆదుకుంటుందన్నది దేశంలోని ప్రజల నమ్మిక. భారతీయ కుటుంబాలకు బంగారం చారిత్రాత్మకంగా ప్రాధాన్యత కలిగిన ఆస్తి. వివాహాలు, పండుగలు, మతపరమైన వేడుకలు బంగారం కొనుగోళ్ల డిమాండ్‌ను పెంచుతాయి. గ్రామీణ కుటుంబాలు తరచుగా బ్యాంకింగ్ ఆస్తులకు ప్రత్యామ్నాయంగా బంగారాన్ని ఉపయోగిస్తాయి.బంగారం ధరలలో ప్రపంచ మార్కెట్లో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ చైనా తర్వాత భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉంది. కుటుంబాలు, ప్రైవేట్ యాజమాన్యం భారతదేశంలో ముందంజలో ఉండగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులు కూడా ఇటీవలి సంవత్సరాలలో బంగారం కొనుగోళ్లను పెంచాయి. ఆర్థిక అస్థిరత నుండి రక్షణగా కేంద్ర బ్యాంకులు బంగారాన్ని చూసే ప్రపంచ ధోరణికి అనుగుణంగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తన బంగారు నిల్వలను క్రమంగా పెంచుకుంది.

# విదేశీ విద్యార్థుల మీద భారీ బాంబ్ వేసిన ట్రంప్

**అమెరికా:** అగ్రరాజ్యం అమెరికాలో భావస్వేచ్ఛ ఎక్కువన్న మాట తరచూ వినిపిస్తుంది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. ఆ వాదనల్లో ఎలాంటి నిజం లేదన్న విషయాన్ని తేల్చి చెప్పేలా నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే.తాజాగా ఆయన తీసుకున్న నిర్ణయం పెను సంచలనంగా మారింది. అమెరికా విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విదేశీ విద్యార్థుల్లో పలువురికి ఈమొయిల్స్ వచ్చా యి. వీటి సారాంశం.. మీ వీసా రద్దైంది. మీ దేశానికి మీరు వెళ్లిపోండని.
దీనికి కారణం.. విదేశీ విద్యార్థులు ఆందోళనల్లోనూ.. నిరసనల్లో పాల్గొనటమే. ఇలా పాల్గొన్న విద్యార్థుల్ని దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లుగా పేర్కొంటూ రాత్రికి రాత్రి వీసా రద్దు చేసినట్లుగా పేర్కొంటూ ఈమొయిల్స్ పం పారు. ఈ తరహా ఈమొయిల్స్ ను అందుకున్న వారిలో భారత విద్యార్థులు కూడా ఉన్నట్లు చెబుతున్నారు. వీసాలు రద్దైన విద్యార్థులు తక్షణమే దేశాన్ని వీడాలని.. లేదంటే బలవంతంగా వారి దేశాలకుతరలిస్తామన్న హెచ్చరికలు చేయటం గమనార్హం.
విశ్వవిద్యాలయాల్లో జరిగిన వివిధ ఆందోనల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన విదేశీ విద్యార్థులతో పాటు.. ఆందోళనల్లో



పాల్గొన్న వారికే కాకుండా ఆ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేసిన వారికి కూడా ఇదే తరహాలో ఈమొయిల్స్ వెళ్లాయి. చివరకు ఈ పోస్టులకు లైకులు కొట్టిన వారికి వార్నింగ్ లు వెళ్లటం విశేషం. బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ వీసా నుంచి విదేశీ విద్యార్థులకు ఈమొయిల్స్ వెళుతున్నాయి. యునైటెడ్ స్టేట్స్ ఇమిగ్రేషన్ నుంచి అందుతున్న ఈ మొయిల్స్ లో.. "అమె రికా జాతీయ చట్టంలోని సెక్షన్ 221(ఐ) ప్రకా రం.. మీ వీసా రద్దు అయ్యింది. ఈ మేరకు స్టూడె ంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ కు బాధ్యత వహించే అధికారులకు సమాచారం వెళ్లింది. మీ వీసా రద్దు అంశం గురించి సంబంధిత కాలేజీ యాజమాన్యానికి తెలియజేయొచ్చు" అని పేర్కొంటున్నారు.వార్నింగ్ మెసేజ్ లు.. ఈ మొయిల్స్ వచ్చిన వారు తమ స్వదేశాలకు వెళ్లేందుకు సీబీపీ హోం యాప్ ను ఉపయోగించుకోవాలన్న సూచన చేసింది. ఆన్ లైన్ లో యాక్టివ్ గా ఉండటం వల్ల కలిగే పరిణామాలు.. భావ ప్రకటనా వ్యక్తమవుతోంది.

## అనంతగిరిలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం...



**అక్షర విజేత అనంతగిరి:** తెలుగువారి ఆత్మగౌరవం నుంచి ఆవిర్భవించిన తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవాన్ని అనంతగిరి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.అరకు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు సివేరి అబ్రహం,అనంతగిరి మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కొట్యాడ అప్పారావు, మండల టిడిపి అధ్యక్షులు అంటిపర్తి బుజ్జిబాబుల చేతులమీదుగా తెలుగుదేశం జెండా ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు అబ్రహం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త అధినేతే అన్నారు.తమ ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబుల నాయకత్వంలో నడుస్తున్నామని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీకి అరకులోయ నియోజకవర్గంలో పూర్వ వైభవం వచ్చిందన్నరు.వర్గ విభేదాలు లేకుండా టిడిపి కేడర్ అంతా ఓకే నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి శ్రమించాలన్నారు. విశాఖ మన్యం మోడల్‌అభివృద్ధికి ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న సేవలను అబ్రహం కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలానికి చెందిన టిడిపి ప్రియాశీల నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకి జోహార్లు నేర్పించి,జెండాకు సెల్యూట్ చేశారు.ఈ కార్యక్రమంలో చిట్టం రాజ్ కుమార్,మాజీ దేదేపా మండల అధ్యక్షులు మొస్య జోగులు,మొస్య రంజిత్,తెదేపా మండల ప్రధాన కార్యదర్శి తడబారికి ఆనందరావు,కిల్లో దయానిధి,కిల్లో రాజు,పొండోయి జగన్ మరియు పాల్గొన్నారు.

## శంభు ప్రసాద్ పదవి విరామం.



**అక్షర విజేత దేవిపట్నం:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం పజిల్లాబాద్ గ్రామానికి చెందిన లంక శంభు ప్రసాద్ శనివారం సాయంత్రం బ్యాంక్ ఆఫ్ బరోడా లో పదవి విరమణ సందర్భం. 25 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని ఏజెన్సీ ప్రజలకు సేవలందిస్తూ మంచి పేరు ప్రత్యేకతలు పొందిన వ్యక్తి అని పలువురు ఆయనను సాలువలతో బొకేలతో సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు బ్యాంక్ ఆఫ్ బరోడా కస్టమర్లు మాట్లాడుతూ శంభు ప్రసాద్ దేవీపట్నంలో విజయ బ్యాంకు 18 సంవత్సరాలు సర్వీసు అందించి.అదే బ్యాంకు ఇందుకూరుపేట గ్రామం వచ్చిన తర్వాత బ్యాంక్ ఆఫ్ బరోడా గా మేనేజ్మెంట్ మారిన తర్వాత మరొక ఏడు సంవత్సరాలు కస్టమర్లకు మంచి సర్వీసు చేసిన వ్యక్తి అని పలువురు ఆయనని సత్కరించారు.ఈ సందర్భంగా శంభు ప్రసాద్ ఆనందం వ్యక్తం చేస్తూ దేవీపట్నం మండల ప్రజలకు ఎంతగానో రుణపడి ఉన్నానన్నారు.బ్యాంకు వచ్చిన కస్టమర్లు అందరూ కూడా నన్ను ఎంతగానో ప్రేమాభిమానంతో పలకరిస్తూ ఆదరిస్తూ స్నేహ సంబంధాలతో కలిసిమెలిసి పోయామని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ మాస్టారు నాని, కర్రీ అప్పారావు మాస్టారు, గారపాటి చిన్ని మాస్టారు, కొత్తపల్లి జై రావు, పందులు పోసియ్య, అడప పండు, బలబద్ర రాము,అడబాల నాగమల్లేశ్వరరావు,బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ హర్ష, సిబ్బంది. శంభు ప్రసాద్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి సబ్ జైలును సందర్శించిన ఎం సునీల్ కుమార్



**అక్షరవిజేత,. చింతలపూడి:** ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాల ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఎం సునీల్ కుమార్ శనివారం చింతలపూడి సబ్ జైలును సందర్శించారు ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి నిందితుల కేసుల వివరాలు వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు మంచినీటి సౌకర్యాలు అనారోగ్యంగా ఉన్న వారి గురించి ఆరా తీశారు జైలు ప్రాంగణంలో ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కేకేవి బుల్లి కృష్ణ చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధు బాబు పానల్ అడ్వకేట్ కే అప్పయ్య పి ఎల్ వి టి కుమార్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కే మాణిక్యాల రావు జైల్ సూపర్నెంట్ కృపానందం ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కలెక్టర్, జడ్పీ చైర్మన్ లను కలిసిన ఎమ్మెల్యే మద్దిపాటి





**గోపాలపురం అక్షర విజేత:** గోపాలపురం శాసన సభ్యులు మద్దిపాటి వెంకట్రాజు ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్ సెల్విని క్యాంపు కార్యాలయంలో, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ పద్మను శనివారం వేరువేరుగా కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రిజర్వుడు నియోజకవర్గమైన గోపాలపురం అభివృద్ధికి అమడ దూరంలో ఉందని అన్నారు. మారుమూల గ్రామాల్లో రహదారులు, మురికి నీటి కాలువల నిర్మాణాలు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఈ ఏడాది వేసవికాలంలో ఎండలు తీవ్ర రూపం దాల్చుతున్నాయన్నారు. ప్రజలకు, పశువులకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు సంబంధించి ప్రత్యేకమైన ప్రణాళికలు తయారుచేసి ప్రజల దాహార్తిని తీర్చాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని, జడ్పీ చైర్మన్ కు శ్రీవెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాలను బహుకరించారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**అక్షర విజేత ఉదయగిరి:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం లో టిడిపి 43 వ ఆవిర్భావం దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. వింజమూరులో వున్న ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో 8 మండలాల కన్వీనర్లు ముఖ్య నాయకులు , బీజెపీ జిల్లా నాయకుల సమక్షంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. అంతకు ముందు వరికుంట పాడులో పార్టీ జెండా ఆవిష్కరించిన కాకర్ల పేదల పక్షాన నిలిచిన పార్టీ టిడిపి అని దానికి అధ్యుడు ఎన్టీఆర్ అని ఆయన తెలుగు ప్రజలు ఉన్నంతకాలం ఆయన చిరస్మరణీయంగా వుంటారని పేర్కొన్నారు..

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com